



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 45, పేజీలు - 08

గురువారం, జూన్ 13, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణం

- అట్టహాసంగా చంద్రబాబు నాయుడి ప్రమాణస్వీకారం
- మంత్రిగా ప్రమాణం చేసి అన్నయ్య కాళ్లు మొక్కిన పవన్ కళ్యాణ్
- మెగా బ్రదర్స్‌తో కలిసి అభివాదం చేసిన ప్రధాని మోదీ





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. నాలుగోసారి ఏపీ సీఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో, జేపీ నడ్డా, ఇతర రాజకీయ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీకాంత్, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అతిరథ మహారథులు కదలివచ్చిన వేళ ప్రమాణస్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నాల్గోసారి ప్రమాణం చేసిన చంద్రబాబు మోహంలో భావోద్వేగాలు

6లో ▶

## ఆయనలా నేను దైవాంశ సంభూతుడిని కాను

- మోదీపై రాహుల్ గాంధీ సెటైర్లు



తిరువనంతపురం (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ రెండు చోట్లా ఘన విజయం సాధించారు. అయితే ఎక్కడ ఆయన ఎంపీగా ఉంటారన్న సందిగ్ధత మాత్రం ఇంకా కొనసాగుతోంది. దీనిపై రాహుల్ క్లారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోదీపై సెటైర్లు వేశారు. ఆయనలా తాను దైవాంశ సంభూతుడిని కానని, ప్రజల మాటే వింటానని చురకలు అంటించారు. దేవుడి చెప్పినట్లు కాకుండా ప్రజలు చెప్పిందే విని అర్థం చేసుకుంటానని

6లో ▶

## ధరణి సమస్యలకు పరిష్కారం

- ఎమ్మార్వో, ఆర్డీవోలకు బాధ్యతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భూ సమస్యలు ఉన్న రైతులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ధరణి దరఖాస్తులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ధరణి పోర్టల్‌లోని పెండింగ్ భూముల అర్జీలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు ప్రారంభించారు. జిఎల్ఎం, టీఎం-38 తోపాటు స్పెషల్ డ్రైవ్ దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్‌లో తీసుకున్న అప్లికేషన్లను పారదర్శకంగా పరిష్కరించే నిమిత్తం క్షేత్రస్థాయి పర్యటనలతోపాటు పాత ఫైల్స్‌ను పరిశీలించాలని నిర్ణయించారు.గతంలో ధరణి సమస్యలు పరిష్కరించే అధికారం కేవలం కలెక్టర్లకు మాత్రమే ఉండేది. వేల సంఖ్యలో అప్లికేషన్లు వస్తున్న నేపథ్యంలో వీటి పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. ఆర్డీవోలు, తహసీల్దార్లకు కూడా లాగిన్ సౌకర్యం

6లో ▶

## కమ్ బ్యాక్ కోసం పాత ఫార్ములా

- ఓదార్పు యాత్ర తరహాలో కొత్త ప్లాన్.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అందని ఫలితమిది. యావత్ ఆంధ్రావని ఏకపక్షంగా ఇచ్చిన తీర్పు ఇది. చరిత్రను తిరగరాస్తూ గత రికార్డులను బద్దలు కొడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి గ్రాండ్ విక్టరీ కొట్టింది. అధికార వైసీపీ ఘోర ఓటమి పాలైంది. 2019 ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే స్థానాల్లో ఘనవిజయం సాధించి యావత్ దేశాన్ని నివ్వెర పరిచిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైంది. వైసీపీకి గట్టి పట్టు ఉందని భావించిన రాయలసీమలోనూ ఫ్యాన్ పార్టీ కకావికలమైంది. 2019 ఎన్నికల్లో 52 స్థానాలకు గానూ 49 చోట్ల ఘన విజయం సాధించిన వైసీపీ ఈసారి కేవలం 7 సీట్లకే పరిమితమైంది. అందులోనూ వైఎస్ కుటుంబం అడ్డాగా పేరుగాంచిన ఉమ్మడి కడప జిల్లాల్లోనూ వైసీపీకి ఘోర పరాభవం ఎదురైంది. మునుపెన్నడూ లేని విధంగా కడప జిల్లాలో టీడీపీ ఏకంగా ఐదుచోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఈ రేంజులో ఓటమికి గల కారణాలను విశ్లేషించే పనిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పడ్డారు. గెలిచిన ఎమ్మెల్యేలను, ఇతర కీలక నేతలను కలిసి వారి అభిప్రాయాలను సైతం తెలుసుకున్నారు. ఐదేళ్ల కాలంలో బటన్ నొక్కడం ద్వారా ప్రతి ఇంటికీ డీబీటీతో సంక్షేమాన్ని అందించినప్పటికీ ఘోర ఓటమికి గల కారణాలను తెలుసుకునే పనిలో పడ్డారు. ఈ స్థాయిలో వ్యతిరేకతను

6లో ▶

## పీసీసీ రేసులో 'ఆ నలుగురు'

- పార్టీ పగ్గాలు ఎవరికి చిక్కేనో.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పీసీసీ పోస్టు ఎవరికి దక్కనుందనే దానిపై పొలిటికల్ సర్కిల్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డే పీసీసీ అధ్యక్షుడిగా ఉండగా.. ఈనెల 27తో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కొత్త పీసీసీ అధ్యక్షుడుని ఎన్నుకోనున్నటలు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఆ పోస్టుకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. పలువురు సీనియర్ నేతలు పీసీసీ రేసులో ఉన్నారు. అయితే పీసీసీ పోస్టు విషయంలో సామాజిక న్యాయం పాటించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రెడ్డి వర్గానికి చెందిన రేవంత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతుండగా రాష్ట్ర పార్టీ బాధ్యతలు బీసీ వర్గానికి ఇచ్చేందుకు కాంగ్రెస్ హై కమాండ్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర పార్టీకి ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు గాంధీభవన్‌లో చర్చ నడుస్తోంది.

6లో ▶

## మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** యావత్ తెలుగు ప్రజానీకం ఎదురుచూస్తున్న క్షణం వచ్చింది. 'కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని' అంటూ పవన్ నోటా వినిపించడంతో మెగా అభిమానుల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి. 2024 ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం లో కీలక పాత్ర పోషించడమే కాదు బరిలో నిల్చున్న తన పార్టీ సభ్యులు 21 అసెంబ్లీ , 2 పార్లమెంట్ బరిలో విజయం సాధించి 100 % విజయం తో చరిత్రలో నిలిచారు పవన్ కళ్యాణ్. ఇక ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. 'కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంత:కరణశుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నాను" అంటూ పవన్ కళ్యాణ్ ప్రమాణం చేశారు. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను అంటూ పవన్ పలకగానే ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు సంతోషం మిన్నంటింది. చప్పట్లు, కేకలతో సభా ప్రాంగణం మార్మోగింది. పవన్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన సతీమణి అన్నా లెజనోవా, సోదరుడు చిరంజీవి

6లో ▶

## ఆర్టీసీ బస్సెక్కిన డిప్యూటీ సీఎం

- సామాన్యులతో ముచ్చట్లు



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** "కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం (జూన్ 12) సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరినీ దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు

6లో ▶

## మోష్ పబ్ కేసులో ఎనిమిది మంది అరెస్ట్

- కొత్త తరహా మోసం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చింది. ఈ మధ్యకాలంలో చాలా మంది అబ్బాయిలు అమ్మాయిల వలలో పడి తమ మొబైల్ లలో డేటింగ్ యాప్ లను ఇన్ స్టాల్ చేసుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు పబ్ యజమానులు

6లో ▶

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ తిరస్కరణ

- తిరస్కరించిన నాంపల్లి కోర్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. రోజుకో ట్విస్ట్‌తో కేసులో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు విచారణలో పోలీసులు దూకుడు పెంచారు. పోలీసులు నాంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మార్చి 10వ తేదీన పోలీసులు ఎఫ్ఐఆర్

6లో ▶

## సమర్ధత మేరకు శాఖలు కేటాయింపు

- కొత్త మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం చంద్రబాబు ఇవాళ ప్రమాణ స్వీకారం అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు అంశాలపై అవగాహన కలిగించే ప్రయత్నం చేశారు. పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు తేడాలు వివరించారు. ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసిన వారిని చేర్చుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో జగన్ నాశనం చేసిన వ్యవస్థలను బాగు చేయాల్సి ఉందని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మంత్రులది కీలక బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. శాఖల వారీగా శ్వేతపత్రాలు సిద్ధం చేసి ప్రజల ముందు ఉంచుదాం అని పేర్కొన్నారు. ఇక, మంత్రులు ఇష్టాయిష్టాలు, వారి సమర్థత మేరకు నేటి లోగా శాఖలు కేటాయిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇచ్చిన శాఖకు పూర్తి స్థాయి న్యాయం చేయాల్సిన బాధ్యత మీదే అని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలం నాగారం గ్రామంలోని చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ నెలల తరబడి పనిచేస్తున్న ఉపాధి కూలీలకు అధికారులు బిల్లులను చెల్లించడం లేదని కేవైసీ పేరుతో బ్యాంకు అధికారులు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు.

అధికారులు చూపించిన కొలతల ప్రకారం పనిచేసిన కూలీలకు రోజువారి వేతనం గిట్టుబాటు కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు వారం వారం వేతనాలు ఇవ్వాలని రోజువారి పే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని పనిముట్లు పార, గడ్డపార, తట్టలు ,ఇవ్వాలని గడ్డపారకు సాన పెట్టడానికి 150 రూపాయలు ఇవ్వాలని సమ్మర్ అలవెన్స్ లు అందించాలని పని ప్రదేశంలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల తప్పుల సవరణకు రేపటి నుండి అవకాశం.

**- మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోని దరఖాస్తులో వివరాలు తప్పుగా నమోదు చేసుకున్న వారికోసం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి పేర్కొన్నారుఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం ప్రజా పాలన దరఖాస్తులను రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించడం జరిగిందని ఏమైనా కారణాలతో దరఖాస్తు చేసుకొని లేదా దరఖాస్తులు వివరాలను తప్పుగా నమోదు చేసిన వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని అటువంటి వారి కోసం ప్రభుత్వం వెసులుబాటును కల్పించిందని ఈ యొక్క వెసులుబాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా అర్హత ఉన్న లబ్ధిదారులు పథకాలకు దూరమైతే సంబంధిత పత్రాలతో మంథని మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరాలని సదుద్దేశంతో ఈ అవకాశాన్ని కల్పించారని మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోష్ పబ్ ఆగడాలకు చెక్ పెట్టిన మాదాపూర్ పోలీసులు

- డేటింగ్ యాప్ ముసుగులో అబ్బాయిల ట్రాప్
- మోష్ పబ్ ఓనర్ తరుణ్ జగదీశ్ ల అరెస్ట్




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** అమ్మాయిలను ఎరగావేస్తూ పబ్ కు పిలిచి పర్సు ఖాళీ చేయిస్తున్న ముఠా సభ్యులను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు మాదాపూర్ పోలీసులు. ఇటీవల ఓ బాధితుడు మాదాపూర్ గలేరియా మాల్ లోని మోష్ పబ్ లో తాను గుర్తు తెలియని అమ్మాయి చేతిలో ఎలా మోసపోయాను, పబ్ నిర్వాహకులు ఎలా చీట్ చేశారో వివరిస్తూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. ఈ ఘటనకు సంబంధించి దిశ దినపత్రికలో ప్రధానంగా వార్త ప్రచురితం అయిన విషయం తెలిసిందే. పబ్ యజమానులు అమ్మాయిలతో కలిసి చేస్తున్న మోసం గూర్చి వెలుగులోకి రావడంతో స్పందించిన మాదాపూర్ పోలీసులు పక్కా ప్రణాళికతో ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆరుగురు వ్యక్తుల ముఠా గ్రూపుగా ఫామ్ అయ్యారు. వీరు నిరుద్యోగ యువతులను ట్రాప్ చేసి వారి పేరు మార్చి డేటింగ్ సైట్స్ లో ఫొటోస్ పెట్టి యువకులతో చాట్ చేయిస్తారు. ఈ ముఠాలోని అమ్మాయిలు అబ్బాయిలను ట్రాప్ చేసి దగ్గర్లోని పబ్స్ కు తీసుకు వెళారు. అంతకు ముందే ఆయా పబ్ మేనేజర్లతో ఒప్పందం కుదుర్చుకుని ఇలా తీసుకువచ్చిన వారి నుండి బిల్లులో తమ వాటా మాట్లాడుకుంటారు. ఇందుకుగాను వీరికి ఆయా పబ్ లలో సపరేట్ క్యూ ఆర్ కోడ్ మెషిన్, సపరేట్ సర్వ్ చేసే వాళ్ళు ఉంటారని డీసీపీ తెలిపారు. డెవిల్స్ నైట్ పేరుతో సపరేట్ మెనూ అమ్మాయితో వచ్చిన కస్టమర్ కి ఇస్తారు. అక్కడి సర్వర్లు అమ్మాయిలకు,10 ఎం ఎల్ ఆల్కహాల్ కస్టమర్ కు 30 ఎం ఎల్ చొప్పున సర్వ్ చేస్తారు. అలాగే భారీగా ఫుడ్ ఆర్డర్ చేశారు. దీంతో పెద్ద మొత్తంలో బిల్ అవుతుంది. అప్పటి వరకు అబ్బాయితో ఉన్న అమ్మాయిలు తీరా బిల్లింగ్ సమయానికి ఏదో రకంగా అక్కడి నుండి ఎస్కేప్ అవుతుంది. కస్టమర్లకు ఎక్కువ బిల్లు వేస్తున్న పబ్ నిర్వాహకులు అలా వచ్చిన మొత్తాన్ని ఈ గ్రూపు,అమ్మాయి,పబ్ నిర్వాహకులు షేర్ చేసుకుంటున్నారు. ఈ ముఠా నగరంలో నలభై రోజుల్లో రూ.40 లక్షల వరకు మోసం చేసినట్లు డీసీపీ వెల్లడించారు.

ఇలా ఈ గ్యాంగ్ నెల రోజుల తర్వాత మరో ప్రాంతానికి షిఫ్ట్ అవుతుంది. మోష్ పబ్ వ్యవహారం బయటకు రావడంతో వీరు హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ సైతం ఇదే తరహాలో మోసం చేసేందుకు వెళ్తుండగా పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ లో 8 మొబైల్స్, ఒక కియా కారు సీజ్ చేశామని, ఈ మోసాలకు పాల్పాడే ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశామని డీసీపీ తెలిపారు. అలాగే మోష్ పబ్ మేనేజర్ చెరుకుపల్లి సాయి కుమార్, మోష్ పబ్ ఓనర్లు తరుణ్, జగదీశ్ లు లను సైతం అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## ప్రజల సౌకర్యార్థం మంథని నుండి చంద్రపూర్ ట్రావెల్ సర్వీసు పునరుద్ధరణ ఎప్పుడు ?



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని నుండి చంద్రపూర్ కు కొన్ని సంవత్సరాలనుండి ప్రజల సౌకర్యార్థం కోసం నడిపే ఎక్స్ప్రెస్ సర్వీసును అర్ధాంతరంగా ఆపడానికి ఎవరి ఆదేశానుసారం బందు చేశారో ప్రజలకు అర్థం కావడం లేదు బ్రిటిష్ వారి కాలంలో రోడ్డు రవాణా వ్యవస్థను ప్రజల సౌకర్యార్థం రోడ్డు మార్గాలు వేస్తే దానిని అభివృద్ధి పదంలో నడిపే ఆర్టీసీ ప్రజల పక్షం ఉంటుందా? మరి అధికారుల పక్షం ఉంటుందా? గత కాలంలో రోడ్ల వ్యవస్థ అధ్వానంగా వివిధ రకాలుగా ఉండేది ఇప్పుడు తారు రోడ్లు ట్రాఫిక్ జాము లేకుండా ట్రావెల్ సర్వీసులు నడుస్తున్నాయి మరి అర్ధాంతరంగా సర్వీసును బందు చేయాల్సిన అవసరం డిప్యూటీ ఆర్ ఎం ,.ఆర్ ఎం కి ఎందుకు బంద్ చేశారో. ఈ సర్వీసును పునరుద్ధరించినట్లయితే రవాణా మంత్రి, ఆర్టీసీ సీ అండ్ ఎండికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని గోటికారి కిషన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోపర్ష మోహన్ ,అజీమ్ ఖాన్, ఇందారపు సదయ్య, కన్నూరి బాపు ,ఏ పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**




**మంథని (ప్రశ్న న్యూస్)** బడిబాట కార్యక్రమం లో భాగంగా రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ప్రాథమికోన్నత పాఠశాల రత్నాపూర్ పాఠశాల లో నిర్వహించిన వెల్కమ్ టు స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాల లో ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ఉచిత యూనిఫామ్ లు, నోట్బుక్కులు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనము అందించడం జరుగుతుందని అనుభవజ్ఞులైన అంకితభావం కలిగిన ఉన్నత విలువలు కలిగిన అన్ని రంగాలలో సమాజ పురో పురోభివృద్ధికి సర్వతో అభివృద్ధికి విద్యార్థులను కార్యోన్ముఖులను చరిత్ర నిర్మాతలుగా విలువిద్యలు అందించే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వం ఉపాధ్యాయులు మంచి నాణ్యత కూడిన విద్య దొరుకుతుందని ఏ అవసరం లేదు. అన్నారు కావున గ్రామస్తులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. నూతనంగా పాఠశాలలో 15 మంది పిల్లలను వివిధ తరగతులలో అడ్మిషన్ చేయించి, పిల్లలందరికీ ఉచిత యూనిఫామ్ లు నోట్బుక్లు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం గౌడ్ పాఠశాల ఏ ఏ పీసీ చైర్మన్ మన్నాల స్రవంతి రత్నాపూర్ గ్రామ కార్యదర్శి పెండ్లి రమ్య స్పెషల్ ఆఫీసర్ సమ్మిరెడ్డి మాజీ సర్పంచ్ భోగే లింగయ్య , రామగిరి మండల ఆర్గనైజ్ సెక్రెటరీ మార్కొండ సంతోష్ తల్లిదండ్రులు ఏపిసి కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## విద్యతోనే వికాసం

### ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

- మెరుగైన సమాజానికి విద్యార్థులతోనే పునాది
- నేటి విద్యా కుసుమాలే రేపటి భవిష్యత్తు వెలుగులు
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేత
- విలువలతో కూడిన విద్యను నేర్పించాలని కోరిన ఎంపీపీ



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నేటి ఈ విద్యా కుసుమాలే దివ్యకాంతులను వెదజల్లుతాయని, ఈ చిరు దివ్వెలే రేపటి లాంతరు వెలుగులవుతాయని అన్నారు.

మెరుగైన సమాజం కావాలంటే అది విద్యతోనే లభిస్తుందని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని గురువులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు ఎందరో మహానుభావులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభలింగ నాయక్, తాజా మాజీ సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో ని వివేకానంద మినీ స్టేడియం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల మరియు బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి 2024 ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,నోట్ బుక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ.

## బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్. తెల్లం వెంకట్రావు



**భద్రాచలం(ప్రశ్న న్యూస్)** భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్స్ మరియు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య హెడ్ మాస్టర్ యస్ యన్ వి రాజా శ్రీనివాసరావు,మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మామిడి పుల్లారావు,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర ,గాడి రాజేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేతుల మీదుగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామడుగు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. వేసవి తర్వాత ప్రారంభమైన విద్యాలయాలు వాటిలో పిల్లలకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పూర్తి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందేలాగా మేము కృషి చేస్తాం అలాగే ఇక్కడ ఉన్న సమస్యలను కూడా కొందరు వివరించారు. అది త్వరలోనే మంజూరు చేస్తానని మీరందరూ బాగుంటేనే నేను బాగుంటాను అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల అంటే అదేదో పాడుబడిన పాఠశాల లాగా ఉంటుందనీ ఉండే కానీ ఇప్పుడు సీఎం పిఎం గారి పిల్లలు కూడా ప్రభుత్వ విద్యాలయాల్లో చేర్దామని రోజులు కూడా వస్తాయి కచ్చితంగా పిల్లల్ని రాచి రంపాన పెట్టకు పెట్టే పాఠశాలలకు పంపకుండా తమ ఇష్టమైనట్టు చదివే పాఠశాలకు పంపి ఎమ్మెల్యే సీఎం పీఎం ఇలా ప్రతి పదవిలోనూ అప్పుడు పాల్గొన్నవారు ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి, కేసిఆర్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హనుమంత్ రెడ్డి, ఇక్కడ ఉన్న అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలనే చదువుకొని మార్కులు తెచ్చి ఐఏఎస్, ఐపీఎస్ లు అయిన వారున్నారు ఈ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో శిక్షణ తరగతులు నిర్వహించిన అది మర మనిషికి నిర్వహించినట్టుగా ఉంటుంది 24 గంటలు మొత్తం చదువు చదువు అని పిల్లల్ని ఒత్తిడి చేస్తే కొన్ని పాఠశాలలో నుంచి చదవలేక కింద పడిపోయిన వారు కిందపడి చచ్చిన వారు కూడా ఉన్నారు. అలాంటిది ప్రతి మనిషికి విద్యార్థులకు మైండ్ రిలాక్సిజన్ ఉండాలి. మైండ్ ప్రశాంతత ఉంటే అంత ఎక్కువ ఆలోచిస్తారు తలకు మించిన భారం ప్రాణం తీస్తది అన్నట్టుగానే వీరందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొన్నారు ఉచితంగా పుస్తకాలు ఉచితంగా బట్టలు ఉచితంగా అన్నము ఉచితంగా ఫలహారము అవసరమైతే సాయంత్రం కూడా ఒక ప్రోగ్రాం పెట్టి నడిపిస్తామని అంటున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ధర్పల్లి ఎంపీపీ నల్లా సారిక హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: కల్లూరు ధర్మేంద్ర

**- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పాఠశాలలు**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** విద్యాశాఖ అధికారులు సీజ్ చేసిన పాఠశాలలో మరల అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. నిన్న ఉప్పల్ హనుమసాయి నగర్ లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ది మాస్టర్ మైండ్స్ పాఠశాలను ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్ పీ) స్వప్న సీజ్ చేసిన సంగతి విధితమే, కానీ సీజ్ చేసిన ప్రిన్సిపాల్ గదిని అక్రమంగా సదరు పాఠశాల యాజమాన్యం సీజ్ ను తొలగించి, అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని వారు అన్నారు. తక్షణమే విద్యాశాకాధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ నిబంధనలకు పాతర వేస్తున్నారని, చట్టాన్ని,నిబంధనలను తమ చేతుల్లోకి తీసుకుని వికృత వ్యాపార పోకడలను అనుసరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. విద్యాశాఖ నిబంధనలనే పాటించని సదరు మాస్టర్ మైండ్స్ యాజమాన్యం, విద్యార్థుల భవిష్యత్ ను ఏరకంగా తీర్చిదిద్దుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యాశాఖ అధికారుల మొద్దు నిద్ర కారణంగానే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వారు ధ్వజమెత్తారు. కాసుల కక్కుర్తి తో విద్యార్థుల భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టి వేయకుండా తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## తనిఖీలు నిరంతర ప్రక్రియ: ఏవో గోపాల్

- ఆయు శ్రీ ఆగ్రో ఏజెన్సీలో తనిఖీలు
- విత్తన, ఫర్టిలైజర్ రికార్డులు పరిశీలన
-యజమాని అమర్నాథ్ రెడ్డి ని అభినందించిన వ్యవసాయ అధికారి



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండల కేంద్రంలోని ఆయుశ్రీ ఆగ్రో ఏజెన్సీలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. యజమానులు ఏమాత్రం ఏమరపాటు లేకుండా తమ రికార్డులను సరిగ్గా చూసుకోవాలని తెలిపారు. విత్తనాలు ఫర్టిలైజర్ ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. ఆయు శ్రీ ఫర్టిలైజర్ యజమాని అమర్నాథ్ రెడ్డి ని అభినందించారు. ఇలాగే నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని, రికార్డులను ఇదేవిధంగా చూసుకుంటూ ఉండాలని తెలిపారు.

## పాఠశాల విద్యాభ్యాసమే పునాదిరాయి

- నేటి బాలలే రేపటి పౌరులు
- సకల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలి: జడ్పీటీసి విశాల శ్రావణ్ రెడ్డి



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** పాఠశాలలోని విద్యాభ్యాసమే భవిష్యత్తుకు పునాదిరాయని కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలో అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం తరఫున కావలసిన సహకారం అందిస్తామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసే తరుణం ఇదేనని, ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం తరఫున కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలి

- పరిహారం చెప్పకుండానే రైతులతో సమావేశాలు ఎందుకు?
- సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు.



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ఆర్ ఆర్ ఆర్ లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎంత పరిహారం ఇస్తున్నారో చెప్పకుండా రైతులతో సమావేశాలు పెట్టడంలో అర్థం ఏంటని సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. బుధవారం నర్సాపూర్ కేంద్రంగా రైతు వేదికలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివిధ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం నిర్వాసితులతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చిందని, మల్లన్న సాగర్ పోరాటంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని ఉద్యమాలు చేసిన సంగతి గుర్తుచేశారు. నేడు అధికారంలో వచ్చిన తర్వాత ఆర్ ఆర్ ఆర్ నిర్వాసితులు, భూములతో పాటు చిన్న చిన్న చిరుద్యోగులు ప్లాట్లు తీసుకున్నారని వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందనివారన్నారు. రైతుల ఒప్పందంతో భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, ప్లాటు కి ప్లాటు ఇవ్వాలని, నిర్వాసితులు కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో గ్రామాలలో భూమి కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, దుర్గేశ్, అంజయ్య, విఠల్, శివ రెడ్డి, సంఘమేశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్

**సిద్దిపేట** దుద్దెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మరియు పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరీ ముఖ్యఅతిథిగా హాజరైయారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ మరియు పాఠ్య మరియు నోట్ బుక్కులను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ మడిబాట కార్యక్రమం ద్వారా దుద్దెడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రైవేటు పాఠశాలలు మరియు ఇతర పాఠశాలలో చదువుతున్న 66 మంది విద్యార్థులను చేర్పించినందుకు మరియు 10వ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 814 ప్రభుత్వ స్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యుదీకరణ, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదులు, కిచన్ షెడ్ల మరమ్మత్తు, త్రాగునీరు వసతి ఏర్పాటు తదితర పనులను 35 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని మరో వారం, పదిహేను రోజులలో పనులు పూర్తయి తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాన్ని సాధించిన అత్యున్నత అర్హతలు గల ఉపాధ్యాయుల విద్యా బోధన చేస్తారని అలాగే ఉచితంగా రెండు జతల యూని ఫాం, పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉప యోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. తాను కూడా మంచిర్యాల జిల్లాలోని దేవపూర్ అనే మారుమూల గ్రామంలో చదువుకున్నానని క్రమశిక్షణ శ్రద్ధతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా చదువుకుంటే ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు కో కరీక్యులర్ యాక్టివిటీస్ లో శిక్షణ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు ఏదైనా సాధించగలమనే మానసిక దృఢత్వాన్ని పాఠశాల స్థాయి నుండే కల్పించాలని అన్నారు.

# పూర్తి స్థాయి బడ్జెట్‌పై రేవంత్ కసరత్తు

## - అసలు సవాల్ రుణమాఫీ నిధులే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రిగా డిసెంబర్‌లోనే బాధ్యతలు చేపట్టినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మార్చిలో మధ్యంతర బడ్జెట్‌నే ప్రతిపాదించారు. కేంద్రం నుచి వచ్చే గ్రాంట్లు, లోక్ సభ ఎన్నికల తర్వాత పరిస్థితుల్ని బట్టి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టాలనుకున్నారు. ఆ ప్రకారం ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు కూడా పూర్తయిపోవడంతో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు.

### జూలై నెలాఖరులోపు పూర్తి స్థాయి బడ్జెట్

2024,-25 సంవత్సరానికి మొత్తం రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంట్ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొంది. ఎన్నికల హామీల అమలు కోసం ప్రభుత్వం రూ.53,196 కోట్లు ప్రతిపాదించింది. నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకుంది. జూలై నెలాఖరులోపు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టి అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఉభయసభలు ఈ బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.

### రుణమాఫీకి నిధుల కేటాయింపు ముఖ్యం

పార్లమెంట్ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఆగస్టు పదిహేనులోపు ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీకి రూ.30 వేల కోట్ల నుంచి రూ.35,000 కోట్ల వరకు అవసరం కానున్నాయి. ఆ మొత్తం నిధులు కేటాయించి బడ్జెట్ రూపొందించాల్సి ఉంది. నిధుల సేకరణకు ప్రణాళిక రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో, ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేపట్టారు. ఒక్క రుణమాఫీకే అంత మొత్తం కేటాయిస్తే ఇతర పథకాలపై ప్రభావం పడుతుంది. అందుకే ఇతర పథకాలపై ప్రభావం పడకుండా రుణమాఫీ చేయడంపై కసరత్తు చేస్తున్నారు.

### మద్యం ధరల పెంపు, భూముల విలువ పెంపుపై ఆలోచనలు

కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హామీల అమలుకు సమస్యలు ఉండవని రేవంత్ రెడ్డి భావిస్తూ వస్తున్నారు. అయితే అనుకున్నట్లుగా ఇండియా కూటమి అధికారంలోకి రాలేదు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు తప్ప కొత్తగా ఎలాంటి ఆదాయం ఉండదని స్పష్టమయింది. ఇప్పుడు అన్ని పథకాలతో పాటు రుణమాఫీకి నిధులు కేటాయించడం పెద్ద సవాల్‌గా మారనుంది. మద్యం ధరలు పెంచడం, భూముల విలువలు పెంచడం వంటి వాటిపై కసరత్తు చేస్తున్నారు. వీటి వల్ల ప్రజా వ్యతిరేకత వ్తుందనే అంచనా ఉన్నా.. హామీల అమలుకు తప్పదని భావిస్తున్నారు.

# విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తాం

## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- మొగిలిగిద్ద పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభం - విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ
- తమ విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగిందన్న ఎమ్మెల్యే - హాజరైన జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి
- గత ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే





**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** ఫరూక్నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాలకు 150 ఏళ్ల చరిత్ర ఉందని. అటువంటి పాఠశాలలను సైతం గత ప్రభుత్వం విస్మరించిందని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ఎంతో చరిత్ర కలిగిన మొగిలిగిద్ద పాఠశాలను అభివృద్ధి చేస్తామని మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులకు బంగారు బాట వేసేది పాఠశాల: జిల్లా కలెక్టర్ శశాంక పాఠశాల విద్యతోనే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ శశాంక బడిబాట కార్యక్రమంలో అన్నారు. మొగిలిగిద్ద పాఠశాలలోని బడిబాట కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తుకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాణ్యమైన విద్య విద్యార్థులకు అందజేయాలని ఉపాధ్యాయులను కోరారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని గుర్తు చేశారు. బాలికల విద్యకు బంధం వేయవద్దు: జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి బాలికలు ఎంతవరకు చదువుకుంటామంటే అంతవరకు చదివించాలని తల్లిదండ్రులను కోరుతున్నానని జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి అన్నారు. చాలామంది తల్లిదండ్రులు విద్యార్థినుల పదవ తరగతి అయిపోయినగానే చదువు మాన్పించడం చేస్తున్నారని అది తప్పు అని అన్నారు. ఆడపిల్లకు చదువు మాన్పించి చదువుకు దూరం చేయరాదని కోరారు. విద్యావంతురాలైన మహిళ తన కుటుంబాన్ని సక్రమంగా నడుపుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఆర్డీఏ పీడీ శ్రీలత, ఐసిడిఎస్ అధికారిని నాగలక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది

## - ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కొల్చారం మండలంలోని వై,మాందాపూర్, సంగాయిపేట గ్రామాల పాఠశాలలను బుధవారం సందర్శించారు. పాఠశాల విద్యార్థులు పుష్పగుచ్చంతో కలెక్టర్ కి స్వాగతం పలికారు.ఈరోజు పాఠశాలలో పున :ప్రారంభం జరుగుతుండడం తో సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు , నోట్ బుక్స్ ,టెక్ట్ బుక్స్ అందించారు. వై మాందాపూర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. పాఠశాలలో అన్ని తరగతి గదులు తిరుగుతూ, పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పరిశీలించారు.పాఠశాల విద్యార్థులను గణితంలో పలు ప్రశ్నలు అడుగుతూ వాటిని పరిష్కరించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చని ,ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు సన్మార్గంలో నడవడానికి చదివే ముఖ్య కారణం అన్నారు. జిల్లాలో 562 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా సుమారు 20 కోట్ల రూపాయలతో అన్ని రకాల పెండింగ్ పనులు పూర్తి చేస్తున్నామని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని గతంలో ఉన్న పాఠశాలలో కంటే నేడు కొత్తదనంతో అన్ని రకాల వసతులను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, అహ్లాదకర వాతావరణం విద్యను అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోనీ పాఠశాలలో ఇప్పటివరకు 93% పెండింగ్ పనులు పూర్తి చేశామన్నారు. గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, ఏకరూప దుస్తులు కుట్టడంలో కూడా మహిళలను భాగస్వామి చేయడం మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు టాయిలెట్స్, వంట గదులు ,బెంచీలు తోపాటు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, అన్ని వసతులు కల్పించామని విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, నాణ్యమైన భోజనం,తో పాటు అనుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారని ,గత సంబీ పదవ తరగతి లో మంచి మార్కులతో 17 మంది అమ్మాయిలు 10/10 మార్కులు సాధించడం జిల్లాకు గర్వకారణం అన్నారు. చదువు విషయంలో ఆడ - మగ తేడాలు చూపొద్దని, అందరినీ సమానంగా చూడాలన్నారు. ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా బడిలోన ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని, తమ పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఎంఈఓ నీలకంఠం జడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ఎంపీపీ మంజుల కాశినాథ్ తాజా మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు రాధక్క మరణం విప్లవో ద్యమానికి తీరని లోటు

ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు చంద్రు పుల్లా రెడ్డి సహచరి రాధక్క మరణం విప్లవో ద్యమానికి తీరని లోటని సీపీఐ( యం ఎల్) చంద్రు పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్య దర్శి మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు.భూమి,భుక్తి,పీడిత ప్రజవిముక్తి కొరకు తన జీవితం పూర్తిగా పేదలకు అంకితం చేసి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు నడిపినా ఉక్కు మహిళా కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మలక్క పేదలకు ఇండ్ల స్థలాలు,పోడు భూములు పంపించేశారని పేర్కొన్నారు.ఇదే రహస్య జీవితంలో కామ్రేడ్ చంద్రు పుల్లారెడ్డి పుల్లారెడ్డి ని పార్టీ లోనే పెళ్లి చెసు కుంది తన తుది శ్వాశ వరకు పేదలు,పోరాట కార్యక్రమాలే జీవితం కొనసాగించిందన్నారు.గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం తుది శ్వాశ విడిచారు. ఆమె విప్లవ పోరాట పటిమకు,ఆమె మరణమునకు సీపీఐ( యం ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ. జాతీయ కమిటీ తీవ్రంగా సంతాపం తెలియ జేస్తుందాని,ఆమె ఆశయాలను నేడు ముందుకు తీసుకెలా అవుసరం ఉందని అన్నారు

## ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచాలి: ఎంపీ డా.మల్లు రవి

**నాగర్ కర్నూల్:** మన ఊరు –మన బడి ప్రో. జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమమును నేడు నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలం లోని మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డి పల్లి గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో మన నాగర్ కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ ఉదయకుమార్ ఐఏఎస్ , జడ్పీటీసీ కేవిఎన్, గ్రామీణ అభివృద్ధి చైర్మన్ ఏనుముల కృష్ణ రెడ్డి, స్థానిక ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా.మల్లు రవి మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచాలి అన్నారు.

బడి బాట కార్యక్రమం లో తప్పకుండా స్థానిక నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఉదయం, సాయంత్రం పూట ప్రచారం చేపట్టి విజయవంతం చేయాలి అని కోరారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫమ్, పుస్తకాలు అందజేశారు. మెరుగైన టీచింగ్ శిక్షణ ఇవ్వండి దానికి కావాల్సిన నిధులు కావాలి అంటే మంజూరు చేస్తాం అని కలెక్టర్ గారిని కోరారు. ప్రతి తరగతి గది లో 40 మంది ఉండాలి అన్నారు.

## రద్దు చేసిన ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

**– పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి**

**హైదరాబాద్ :** రద్దు చేసిన ఐటీఐఆర్ ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశ లో మాట్లాడుతూ కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ ప్రభుత్వం పది ఏండ్ల నుండి విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదు ఈ సారి మీరు కుంటి సాకులు చెప్పకుండా విభజన హామీలు నేరవీర్చాలని కోరారు. లేదుపేపరుకే పరిమితమైన పసుపు బోర్డును,సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ కి జూన్24 న ఉన్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని కోరారు..తన నియోజకవర్గం గుండా వెళ్లే మూసి నది ప్రక్షాళన కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు.అగ్నిపథ్ కు వ్యతిరేకంగా కొట్లాడిన విద్యార్థిని బిజెపి,బీఆర్ ఎస్ పొట్టన బెట్టుకుంది. తెలంగాణ బిడ్డల పైన పెట్టిన అక్రమ కేసులని కేంద్ర సహాయక హోం మంత్రిగా ఉన్న బండి సంజయ్ వెంటనే ఉపసంహరించాలి.మోడీ వైఫల్యాలను కేసీఆర్ ఏనాడు ఎండగట్టలేదు తెలంగాణ ప్రజల చెవులో పూలు పెట్టిన పరిస్థితులు ఇక నుండి సాగనియ్యమన్నారు.బీజేపీ వైఫల్యాలను ప్రతి రోజు ఎండగడతాం.మీరు కేంద్రానికి మంత్రులే కాదు తెలంగాణ బిడ్డలను మరవద్దన్నారు.

## ఆర్మూర్ బస్టాండ్‌లో ఘోర ప్రమాదం

**– మహిళ రెండు కాళ్లు పైనుంచి వెళ్లిన ఆర్టీసీ బస్సు**



**నిజామాబాద్** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్టాండ్ పరిధిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది నిజామాబాద్ నుండి నిర్మల్ వెళ్తున్న టిఎస్ 18 టి5355 బస్సు ఆర్మూర్ బస్టాండ్ లో గల స్టేజి వద్ద నిలుపగా డ్రైవర్ బస్సులు గమ్యస్థానానికి చేర్చడం కోసం వెనుకకు తీయనిస్తున్న క్రమంలో సుజాత 50 అనే మహిళ అజాగ్రత్తగా బస్సు ఆపమంటూ వెనక నుండి పరిగెత్తుకుంటూ రావడంతో అది గమనించని బస్సు డ్రైవర్ ఆమెను ఢీకొనడంతో బస్సు వెనక చక్రాలు ఆమె రెండు కాళ్లపై నుండి వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై అశోక్ అంబులెన్స్ ను పిలిపించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించి బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## ఎంఆర్ సి భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ఖాళీ చేయండి



**జగిత్యాల** జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఎమ్మార్సీ భవనాన్ని కబ్జా చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎంపిపి, ఎంపిడివో, ఎంపీవో కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయాలని బుగ్గారం మండల అభివృద్ధి కమిటి అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి లు స్థానిక తహశీల్దార్ కు, ఎంపిడివో కు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు స్వయంగా తహశీల్దార్ మాజీద్, ఎంపిడివో మాడిషెట్టి శ్రీనివాస్‌లను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేసి, వాస్తవ పరిస్థితులను వివరించారు.గతంలో అద్దె భవనంలో ఉన్న ఎంపిపి కార్యాలయాన్ని రాజకీయంగా ఎమ్మార్సీ భవనం పై కన్ను పడి కబ్జా చేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారుల నుండి గానీ, ప్రభుత్వం ద్వారా గానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కబ్జా చేసి ఎంఆర్ సి భవనంలో ఎంపిపి కార్యాలయాన్ని కొనసాగించడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తగదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంగన్ వాడీ కేంద్రానికి ఎదురుగా గల ఎమ్మార్సీ భవనంలో ఎంపిపి కార్యాలయం కొనసాగడం వలన రాజకీయ నాయకుల, కార్యకర్తల అడ్డాలు, ఇదే సాకుగా భావించి మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు కూడా అక్కడే అడ్డాలు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు వివరించారు. వీటి వలన పాఠశాలలోని ఆడ పిల్లలకు, మహిళా టీచర్లకు, అంగన్ వాడీ టీచర్లకు, పిల్లల తల్లులకు, అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలకు, మహిళలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు, ఆకతాయిలు, ప్రవర్తన సరిగా లేని కొందరు రాజకీయ నాయకుల వలన అనుకోని సంఘటనలు జరిగే ప్రమాదం కూడా పొంచి ఉందని వారు తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో శ్రీనివాస్ లతో ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రాంగణంలో గల ఎమ్మార్సీ భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ప్రైవేట్ అద్దె భవనంలోకి లేదా గత కొన్ని ఏండ్లుగా ఖాళీగా ఉన్న సిరివంచ కోట బాపతు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి లేదా, దాని ప్రక్కనే ఖాళీ ఉన్న అంగన్ వాడీ భవనం లోకి మార్చాలని వారు సూచించారు. గతంలో కూడా అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే ఈ కార్యాలయాన్ని ఖాళీ చేయక పోతే ఆడపిల్లల, మహిళల రక్షణ కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడుతామని వారు పేర్కొన్నారు.

## ఫుట్ బాల్ కోచ్ మాబుసాబ్‌కు లక్ష ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం

**– మానవత్వం చాటుకున్న ఎమ్మిగనూరు క్రీడాకారులు**



**ఎమ్మిగనూరు** ఫుట్ బాల్ కోచ్ మాబుసాబ్ ఆరోగ్య పరిస్థితిపై చలించిపోయారు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన క్రీడాకారులు. గత నెల రోజులుగా న్యుమోనియాతో బాధపడుతున్న మాబుసాబ్ కు మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మిగనూరు ఫుట్ బాల్ క్లబ్ అసోసియేషన్ (జఈం) సభ్యులు కలిసి వైద్యం ఖర్చుల కోసం రూ.లక్ష ఐదు వేల నగదును ఆర్థిక సహాయంగా అందించి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా బాధిత కుటుంబానికి వై.ఎఫ్.ఎ క్రీడా సభ్యులు అండగా ఉంటామని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వై.ఎఫ్.సి క్రీడా సభ్యులు విక్రమ్, పెద్దఈరన్న, ప్రసాద్, వీరేష్, ముని, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, హనీఫ్, కర్ణకార్ రెడ్డి, శ్రీరాములు, సిజి ఈరన్న, విజయ్, చాంద్, లతీఫ్, నరసింహారాజు లు పాల్గొన్నారు.

## నందికొట్కూరు పట్టణంలో రోడ్డు ప్రమాదం

**– ముగ్గురు వ్యక్తులకు గాయాలు**





**నందికొట్కూర్ :** నందికొట్కూరు పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉదయం రోడ్డు ప్రమాదం చోటు బుధవారం చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాళ్ల లోడుతో కర్నూల్ కి వెళ్తున్న ట్రాక్టర్, కోళ్లు సరఫరా చేసే బొలెరో వాహనం కర్నూల్ నుండి నందికొట్కూరు కు వస్తున్న బొలెరో వాహనం టైరు పేలడంతో రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా పడిన ట్రాక్టర్, బొలెరో వాహనాలను తొలగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని



బాల బాలికలు ఏ విధమైన పనిలో ఉండరాదని బడిలో ఉండాలని, బాల బాలికలచే పనులు చేయించారాదని పని చేయించిన తల్లిదండ్రులు పనిలో పెట్టుకున్న యజమానులు చట్ట ప్రకారం శిక్షించ బడతారని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రియదర్శిని జూనియర్ సివిల్ జడ్జిలు దివ్య అన్నారు. బుధవారం నందికొట్కూర్ పట్టణం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరాముడు ఆధ్వర్యంలో నందు బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరినైనా బాల కార్మికులను పనిలో గాని, ప్రమాద భరిత రంగాల్లో గానీ పెట్టుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాలలతో, బాలల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతినిధులు రాష్ట్రంలో బాల కార్మికుల లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంగన్‌వాడీ, సచివాలయం, కార్మికశాఖ, పోలీసుశాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూశాఖల భాగస్వామ్యంతో పూర్తిస్థాయిలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని సూచించారు, అదేవిధంగా పర్యావరణం పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు వాయు కాలుష్యం నీటి కాలుష్యం వివిధ రకాల కాలుష్యం నివారణ పై పొల్యూషన్ అధికారులు అవగాహన కల్పించాలని వారికి సూచించారు ఈనెల 29వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రఘునాథరెడ్డి రహింతుల్లా వెంకటేశ్వర్లు కేశాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## నందికొట్కూర్ పట్టణంలో చంద్రబాబు ప్రమాణస్వీకారానికి భారీ స్క్రీన్లు ఏర్పాటు



**నందికొట్కూర్ :** నందికొట్కూరులోని అల్లూరు రోడ్డు ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని భారీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలను టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య. ఈవో ఆర్ డి సంజన ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చూడడానికి పట్టణంలోని ప్యారడైజ్,ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ మరియు శివశంకర్ థియేటర్ దగ్గర అధికారులు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా పట్టణంలోని ప్రజలు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని చూశారు.ఈ స్క్రీన్ లో దగ్గర మహిళలు కూడా భారీగా వచ్చి కార్యక్రమాన్ని చూశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రులు ప్రమాణా స్వీకారం చేశారు.చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఈలలు కేకలతో ఫంక్షన్ హాళ్లు మార్మోగాయి.

## సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా పర్యటన

**– పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు:**

**– జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి :** నేడు రేపు ఈ నెల జూన్ 12 మరియు 13 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల, తిరుపతి పర్యటన నేపథ్యంలో పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని అధికారుల సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గారు ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తో కలిసి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలోఎస్పీ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం మొట్ట మొదటి సారిగా తిరుమల తిరుపతి పర్యటనకు రానున్నారని, నేటి బుధవారం రాత్రి 07.45 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన బయల్దేరి రాత్రి 8.50 గం.లకు తిరుమలకు చేరుకొని గాయత్రి నిలయం అతిథి గృహం నందు రాత్రి బస చేయనున్నారని, మరుసటి దినం ఉదయం 7.30 గం.లకు తిరుమల శ్రీవారి దర్శనానంతరం 9 గంటలకు తిరుమల నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ తదితరాల ఏర్పాటు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదు అని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం ముందస్తు భద్రత లైజన్ లో భాగంగా కలెక్టర్ గారు ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి రేణిగుంట విమానాశ్రయం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమల చేరుకుని జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులతో కలిసి ముఖ్యమంత్రి బస చేయనున్న గాయత్రి నిలయం అతిథి గృహాన్ని, టెంపుల్ దర్శన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, శ్రీనివాస రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీలలో తై బజార్ నిలిపి

**నేషనల్ హాకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్**



**కోరుట్ల :** కోరుట్ల మున్సిపాలిటీలో తై బజార్ నిలిపివేయాలని నేషనల్ హాకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్ డిమాండ్ చేశారు..బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు తై బజార్ టెండరు నిర్వహిస్తూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు... గత ఏప్రిల్ మాసంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ కోర్టు తీర్పు రాకముందే వసూళ్లకు దిగడం బాధాకరమన్నారు.. ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చేవరకు వసూలు నిలిపివేసి చిరు వ్యాపారులకు ఆదుకోవాలని ఆయన కోరారు.. ఎవరైనా ఒత్తిడి చేస్తే చిరు వ్యాపారస్తులు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసవ్విర్,సంఘం సభ్యులు మారు హనుమక్క,బాలక్క, అందే లక్ష్మి,మల్లవ్వ, అలువాల లక్ష్మి, గంగాధర్,ముజీబ్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు


## ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం పట్ల సంబరాలు

**– గోషామాయిల్ నియోజవర్గం లో పండుగ వాతావరణం**



**హైదరాబాద్** ; ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టిడిపి నాలుగోసారి ఘన విజయం గా ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేస్తున్న అభివృద్ధి నాయకుడు నారా చంద్రబాబునాయుడు మరియు మహాకూటమి బిజెపికి మరియు పవన్ కళ్యాణ్ ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలందరి తరపున గోషామహల్ సీనియర్ నాయకులు రామ్ నారాయణ యాదవ్, ఊర్మిళా దేవి సింగ్, కేడీ దినేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి రంగులు చల్లుకొని స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసారు.తెలుపుతూ ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం సైకిల్ ఫుల్ స్పీడ్ గా వైయస్సార్ సిపి పార్టీకి క్లీన్ స్విఫ్ చేసిన తెలుగుదేశం పార్టీ ప్రజలే, అదే విధంగా రాబోయే సమయంలో తెలంగాణలో కూడా తెలుగుదేశం జెండా తెలంగాణ అడ్డా అని నినాదంతో తెలంగాణ తెలుగుదేశం గోషామయిల్ నియోజకవర్గం లో ఎన్టీఆర్ రామకృష్ణ థియేటర్ ఎదురుంగా నాయకులు సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో గోషామహల్ సీనియర్ నాయకులు రామ్ నారాయణ యాదవ్, ఊర్మిళా దేవి సింగ్, కేడీ దినేష్, ు అనిల్, వాసు శ్రీనివాస్, ఘన్ శ్యామ్ భాటి, జె మహేష్ బాబు, జయరాజ్ యాదవ్, అజీజ్ ఖాన్, వినోద్ కుమార్, సోమశేఖర్ కుర్మా, ఆనంద్ ఆండెకర్, ఆనంద్ సింగ్, సంతోష్ సింగ్, అమర్నాథ్ సింగ్, నర్సింగ్ ప్రసాద్, రాజు ముదిరాజ్, సాంబశివ ముదిరాజ్, వెంకటేష్, సరస్వతి బాయ్, తులసి బాయ్, మహమ్మద్ రఫీక్, రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి హాజరైన అరకు టీడీపీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కృష్ణ జిల్లా కేసరి పల్లిలో రాష్ట ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న తరుణంలో బాగాంగనే అరకు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర తో నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే కూటమి నేతలలో నూతనోత్సాహం సంతరించుకుందని ఎక్కడికక్కడ తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు.తమ నేత నాలుగోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టడంతో ఆనందంతో తడిసి ముద్దవుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.చంద్రబాబు నాయుడు సారథ్యం లోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేసారు.గత అయిదేళ్లు కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కిందని దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగాఎన్డీయే కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు రావడం ఇదే తొలిసారని ఇంతటి ఘనవిజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు ఋణ పడి ఉంటామని చెప్పారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు డొన్ను దొర శుభాకాంక్షలు తెలిపారు.

### బాబు ప్రమాణ స్వీకారానికి వస్తూ

# టీడీపీ కార్యకర్త మృతి

**గన్నవరం** ఉంగుటూరు మండలం పొట్టుపాటి టోల్గేట్ వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వస్తు టిడిపి కార్యకర్త మృతి చెందాడు. మృతుడు నూజివీడు మండలం తుక్కులూరు గ్రామానికి చెందిన నాయుడు దేవా ( 45). ఎండ తాకిడి తట్టుకోలేక సొమ్మసిల్లి గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పటల్ తరలించారు.

# కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**సూర్యాపేట:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా కోదాడ రూరల్ మండలం గుడిబండ గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి కి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ, పార్టీలు వేరైనా లక్షల మంది గుండెల్లో నందమూరి తారక రామారావు అభిమానం కలదు అన్నారు . కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం నేర్పింది , సంక్షేమ పథకాలను ప్రారంభించింది ఎన్టీ రామారావు అన్నారు. నారా చంద్రబాబునాయుడు పాలనలో బీసీలకు రాజ్యాధికారము కల్పించినారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించింది

అంటే దానికి చంద్రబాబు నాయుడు హైదరాబాదు నగరాన్ని సాఫ్ట్ వేర్ రంగం ను శిఖరాగ్రంగా ఉంచడమే కారణం. చిలుకూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాతులూరి గురవయ్య మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ఆంధ్ర రాష్ట్ర కంటే తెలంగాణ రాష్ట్రంలోనే బలమైన కార్యకర్తల కలరనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోదాడ సహకార సంఘం అధ్యక్షురాలు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి రమాదేవి,మట్టా కృష్ణారెడ్డి, గునుగుంట్ల శ్రీనివాసరెడ్డి, సోమపొంగు బిక్షం, ఓరుగంటి రామకృష్ణ,వీర్ల లక్ష్మారెడ్డి, నర్సింబోతు గీత . విరగాని రామకృష్ణ ,రాజుల లింగయ్య,కందరబోయిన శ్రీను, మునగా వెంకటేశ్వర్లు,చారి.పల్లా సైదులు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేత వైవీ రామిరెడ్డికి షాక్.

- నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేపట్టారని ఫిర్యాదులు.
- వైవిరామిరెడ్డి కంపెనీకి 75 కోట్ల జరిమానా విధించిన అధికారులు
- ఎస్ ఎల్ వి స్టోన్ క్రషర్స్ కు షోకాజ్ నోటీసులు
- అటవీ భూముల్లో కూడా మైనింగ్ చేపట్టారని మరో ఫిర్యాదు.


**నెల్లూరు** నెల్లూరు జిల్లాలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నేతలు ఎలా దోచుకున్నారో,ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటివరకు తమకు ఎదురేలేదని తమకు దురు ఎవరు వస్తారో రండి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెల్లూరు జిల్లాలో సహజ వనరులను యదేచ్ఛగా కొల్లగొట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వైసిపి నేతలకు మైండ్ తిరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.అదే కోవలో నెల్లూరు జిల్లాలోని రాపూరు సమీపంలో ప్రముఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వైవి రామిరెడ్డి ఎస్ఎల్ వీ స్టోన్ క్రషర్స్ ను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎస్ఎల్వీ స్టోన్ క్రషర్స్ అనేక అక్రమాలకు పాల్పడినట్టు పలువురు ఫిర్యాదు చేశారు. సుమారు 10 లక్షల టన్నుల బ్లూ మెటల్ ను అక్రమంగా మైనింగ్ చేపట్టినట్లు మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు ఫిర్యాదు రావడంతో వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్ఎల్ వీ స్టోన్ క్రషర్స్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. సుమారు 75 కోట్ల జరిమానాను విధిస్తూ, వెంటనే చెల్లించాలని షోకాజ్ నోటీసులు జారీ చేసారు. షోకాజ్ నోటీసుల జారీతో ఎస్ఎల్వి స్టోన్ క్రషర్స్ నిర్వహించే నిర్వాహకులు బెంబేలెత్తారు. నిన్నటి వరకు అధికారంలో ఉండడంతో ఒక్క అధికారికి కూడా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతున్న ఈ ప్రాంతానికి రాలేదు. కానీ అధికారం పోవడంతో పరిస్థితి తలకిందులైంది.దీనితోపాటు అదనంగా అటవీ శాఖ భూముల్లో కూడా అక్రమ మైనింగ్ చేపట్టారని మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు వీరిపై ఫిర్యాదు చేశారు. దీనిని కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వైసిపి సీనియర్ నేత ఆదాలకు అన్ని తానై ఎన్నికలు నిర్వహించిన వైవి రామిరెడ్డికి భారీ జరినామాతో పాటు మైన్స్ అండ్ జియాలజీ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మిగిలిన నేతలు వణికి పోతున్నారు.

# బీసీ జనార్దన్ రెడ్డికి మంత్రి పదవి రావడంతో టిడిపి నాయకులు సంబరాలు...



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి మంత్రి పదవి రావడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మన బనగానపల్లె నియోజకవర్గానికి మొదటిసారిగా మంత్రి పదవి రావడంతో టిడిపి నాయకులు బస్టాండ్ సెంటర్లో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, కొలిమిగుండ్ల అందేరాము, బొట్టు స్వామి, నాగార్జున రెడ్డి, తెలికి నాగేశ్వర్ రెడ్డి, గూడూరు నాగేశ్వర్రెడ్డి, నిమ్మకాయల చిన్న దస్తగిరి, గ్రామ టిడిపి అధ్యక్షుడు బత్తూరి శీను, టైలర్ వెంకట్రాముడు, సీతారామయ్య, నర్సింహులు, చంద్రశేఖర్, రవి, మధు,మంధా విజయ్, దస్తగిరి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా టీడీపీ శ్రేణులు సంబరాలు





**తుగ్గలి** 5 కోట్ల ఆంధ్రుల అభిమాన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా మరియు రాష్ట్ర మంత్రివర్గానికి మద్దతుగా మండల పరిధిలోని వై.జి తాండలో నాయుడు నాయక్,రోళ్లపాడు తులసి నాయక్ ఆధ్వర్యంలో భారీగా సంబరాలను నిర్వహించుకొన్నారు. బుధవారం ఉదయం గ్రామం మధ్యలో భారీగా బాణా సంచాలు పేల్చి,కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో బంజారా గ్రామాలలో అభివృద్ధి సున్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్,తులసి నాయక్,జెతే నాయక్,వెంకటేష్ నాయక్, గోవిందు నాయక్ లు పాల్గొన్నారు

# తూతూ మంత్రంగా కూల్చివేత్తలు

- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న చైన్ మెన్లపై చర్యలేవి.? - ఇన్ని అక్రమ నిర్మాణాలు చేస్తుంటే నిద్రపోయారా అధికారులు
- రంగులు వేసే వరకు నోటీసులు ఇవ్వలేదంటే ఎన్ని లంచాలు తీసుకున్నారో - అక్రమ నిర్మాణాల కూల్చివేతలో చైన్ మెన్ ల డబుల్ గేమ్
- లంచాలు లక్షలలో తీసుకొని తూతూ మంత్రంగా కూల్చివేతలు - అక్రమ నిర్మాణాలపై పత్రికలో వచ్చిన కథనాలపై అధికారుల స్పందన ఉండదా.?
- కూల్చివేతలపై మీడియాకు సమాచారం ఉండదు ఫోటోలు పంపించారు, అంతా మామూళ్ల మాయాజాలమా.?



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** నార్త్ జోన్ జోనల్ కమిషనర్ పరిధిలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అసలు అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేక హాయిగా నిద్రపోతున్నారా తెలియని పరిస్థితి. అక్రమ నిర్మాణాలపై పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు స్పందించకపోవడం వెనక లక్షలలో లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికలలో కథనాలు వచ్చిన అక్రమ నిర్మాణాలను కాకుండా అధికారులకు ఎవరు మామూళ్లు ఇవ్వలేదో వాళ్ళ భవనాలే కూల్చి వేస్తున్నారని అదే పత్రికలలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన కథనాల భవనాలను ముందుగానే లంచాలు తీసుకొని కూల్చి వేయకుండా వెనకడుగు వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కూల్చివేతలంటే తూతూ మంత్రంగా కూల్చివేయడమే తిరిగి రెండు రోజులలో నిర్మాణ పనులు ప్రారంభించాలని టౌన్ ప్లానింగ్ అధికారులే చెప్పడం వాళ్ళ అవినీతికి నిదర్శనంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో తూతూ మంత్రంగా కూల్చివేతలు చేయడం దానికి స్థానిక నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా మారింది. అక్రమ నిర్మాణాలపై కొంతమంది రాజకీయ నాయకులు మామూళ్లు తీసుకొని నాలుగైదు మందిని వెనుకేసుకొచ్చి చైన్ మెన్ల సహకారంతో కూల్చివేతలు అడ్డుకోవడం సీతాఫలమండి డివిజన్లోనే సాధ్యం ఎందుకంటే సీతాఫలమండి లో ఉన్న అక్రమ నిర్మాణాలు మరెక్కడా లేవనడానికి అతిశయోక్తి కాదు. సాక్షాత్ ఏసిపి దగ్గరుండి కూల్చివేసిన చైన్ మెన్ అడ్డుకోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతాఫల్మండిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను చైన్ మెన్ ల కనుసైగలోనే జరుగుతున్నాయని జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అవినీతికి పాల్పడుతున్న చైన్ మెన్లను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేతపై మీడియాకు ఎందుకు సమాచారం ఇవ్వరు

జిహెచ్ఎంసి పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై ఏసీపీలు పూర్తి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పత్రిక విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూల్చివేత్తలు చేస్తున్న సమాచారాన్ని మీడియాకు ఇవ్వకుండా లోలోపల తూతూ మంత్రంగా కూల్చివేసి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ లక్షల లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు అధికారులే పూర్తిగా సహకరిస్తూ జిహెచ్ఎంసికి రావలసిన కోట్ల ఆదాయాన్ని వాళ్ళ జేబుల్లో నింపుకొని కోటీశ్వరులుగా మారిపోతున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ వాళ్ళు చేసే పర్యటనలు ట్విట్టర్లో ట్విట్ చేయడానికి ఉత్సాహం వ్యక్తం చేస్తారు కానీ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకుంటున్నామని, స్పందిస్తున్నామని ఎందుకు మీడియాకు తెలపడం లేదని దీని వెనకాల ఉన్నత అధికారుల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ శాఖలో పారదర్శకంగా లేని పాలనతో ప్రభుత్వానికి నష్టమని అధికారులు పూర్తిగా లంచాలకు మరిగి అక్రమ నిర్మాణాల కూల్చివేతలను సైతం కమర్షియల్ గా మార్చుకొని విధులు నిర్వహిస్తున్నారు. పారదర్శకత లేని పాలనాకు నిలువెత్తు నిరదర్శనంగా మారింది జిహెచ్ఎంసి పరిపాలన అని స్థానికులు



ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుంటారో లేక ఇది ఇంతే అని వీళ్ళు కూడా బాధ్యతలను గాలికి వదిలేస్తారు వేచి చూడాలి.

# ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏలేటి మరో బహిరంగ లేఖ
- లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారు
- తక్షణమే హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి
- రుణమాఫీకి డేట్ ఇచ్చినట్టే మిగతా హామీలకు డేట్స్ ఇవ్వాలి
- బిజెపి శాసన సభా పక్షం నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్



**హైద్రాబాద్ :** ;సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఆరు నెలలైంది.... లోకసభ ఎన్నికల కోడ్ కూడా ముగిసింది ... ఇకనైనా సాకులు మాని, మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలను ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని పిసిసి చీఫ్ గా రేంత్ రెడ్డి మాటిచ్చారని, ఇప్పుడు ఆ మాటను మరచిపోయారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన 99 రోజులకు పార్లమెంటు ఎన్నికల షెడ్యూలు వెలువడడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా హామీల అమలు సాధ్యపడడం లేదని మీరు చెప్పుకుంటూ ఇన్నాల్లు తప్పించుకున్నారు. ఇపుడు ఎన్నికల కోడ్ ముగిసింది. మీరు అధికారంలోకి వచ్చి కూడా ఆరు నెలలైంది. కానీ మీరు ఇచ్చిన 420 హామీల్లో ప్రధాన అంశాలు మాత్రం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే స్పష్టత ఇవ్వకపోవడమంటే మీకు ఓట్లు వేసి, అధికారాన్ని అప్పగించిన ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకున్న పంటరుణాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9వ తేదీనే ఏక కాలంలో మాఫీ చేస్తామన్న మాటను నిలబెట్టుకోకుండా మాట తప్పి అన్నదాతలను మోసం చేశారు. దాంతో లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతోందని గ్రహించి ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తూ రుణ మాఫీ హామీ అమలును ఆగస్టు 15కు వాయిదా వేసి రైతన్నల నమ్మకాన్ని కోల్పోయారు. ఫలితంగా లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భంగపడింది. 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ 8 ఎంపీ సీట్లు గెలిస్తే ... ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బిజెపి కూడా 8 లోకసభ సీట్లను గెలుచుకుంది. అంటే ప్రజలు కాంగ్రెసును తిరస్కరించినట్లే కదా. లోకసభ ఎన్నికలు మీ ప్రభుత్వ వంద రోజుల పాలనకు రెఫరెండం అని మీరే ప్రకటించారు. అంటే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేస్తున్న మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించినట్టే కదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీశారు. ప్రధానంగా రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, నిరుద్యోగుల వంటి పలు వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు జాడే కనిపించడం లేదని మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లలో ఇచ్చిన హామీల మాటేంటి. వ్యవసాయం - రైతు సంక్షేమం, నీటిపారుదల, యువత - ఉపాధి కల్పన, విద్యారంగం, వైద్యరంగం, గృహ నిర్మాణం, రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక రంగం, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల సంక్షేమం, కార్మిక వర్గ సంక్షేమాలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనా ముఖ్యమంత్రి గారూ... ఈ వాగ్దానాలను ఎలా అమలు చేయాలనే అంశంపై సిఎంగా మీరు అధికారులతో కనీస కసరత్తు కూడా చేస్తున్నట్టు కనిపించడం లేదు. ఇది హామీల ఎగేవత ధోరణి కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో మొదటిది మహాలక్ష్మి స్కీము ... మహిళలకు ప్రతి నెల రూ.2500. రెండో అంశంగా - రైతు భరోసా ప్రతి ఏటా అని హామీ ఇచ్చారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. వీటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు. వరి క్వింటాలుకు రూ. 500 బోనస్ కేవలం సన్న వడ్లకే అంటూ మెలిక పెట్టి అన్నదాతలను మోసగిస్తున్నారు. ఈ వరికి బోనస్ హామీని బోగస్ చేసిన విధంగానే మిగిలిన వాగ్దానాలను కూడా ఏదో మెలికలు, షరతులు విధించి నీరు గార్చాలని చూస్తే మాత్రం బిజెపి సహించదని, ప్రజల తరఫున నిలబడి ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతామని మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో ఐదో అంశంగా యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు, ఇక ఆరో అంశంగా చేయూత పథకం కింద పించన్లను నెలకు రూ.4000 కు పెంచుతామన్నారు కదా ... మరి ఏమైంది? పాపం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులంతా తమ పెన్షన్ల మొత్తాన్ని ఎప్పుడు పెంచుతారని నిరీక్షిస్తున్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలుపై కూడా అధికారులు, మంత్రులతో సిఎం ఎందుకని కసరత్తు చేయడం లేదు? నిరుద్యోగ యవతకు 2024 ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూపు వన్ నియామకాలన్నారు. 2024 ఏప్రిల్ ఒకటిన గ్రూపు - 2 నియామకాలన్నారు. ఏమైంది? నిరుద్యోగ భృతి ప్రతి నెలా రూ.4000 ఇస్తామన్నారు. యువ మహిళా సాధికారత పేరుతో 18 ఏళ్లకు పైబడిన వారిలో చదువుకుంటున్న యవతులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామన్నారు. మరి వీటి అమలుకు సంబంధించిన కసరత్తేది... అధికారులతో మీటింగులేవి సిఎం గారు. రుణ మాఫీ మాదిరే ఈ హామీలను కూడా ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఎందుకు చెప్పడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. వాగ్దానాల అమలు కార్యాచరణపై కసరత్తు లేకపోవడంతో, కాంగ్రెస్ ఎని సర్కారు ఇచ్చిన హామీలను ఎగ్గొడుతుందనే అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రజల అనుమానాలు నివృత్తి చేసేలా హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాల్సిన బాధ్యతల నుంచి ముఖ్యమంత్రి తప్పించుకోలేరని చెప్పారు. సీఎం క్యాంప్ ఆఫీసులో ప్రతిరోజు ప్రజా దర్బారు అన్న హామీ అటకెక్కింది. ప్రజా దర్బార్ మొక్కుబడి తంతుగా సాగుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన కాళేశ్వరం కుంభకోణంపై న్యాయవిచారణ జరుగుతోంది, సరే, మరి ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు జరిగాయా లేదా, జరిగితే అందుకు బాధ్యులపై చర్యలేవీ .... పౌర సేవల హక్కుల చట్టం తీసుకొస్తామన్నారు, కానీ దాని ఉసే లేదు. పథకాల అమలు కోసం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు, కానీ అలాంటి కదలికే లేదు.మీరిచ్చిన 420 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వేళ్ల మీద లెక్కించదగిన కొన్నింటిపై మాత్రమే మీ సర్కారు దృష్టి సారించింది. ఇంకా లెక్కకు మిక్కిలి హామీల అమలుపై మీ ప్రభుత్వంలో కదలికే లేదు. ఇది ముమ్మాటికీ ప్రజలను దగా చేయడమే. హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని బిజెపి తీవ్రంగా ఆక్షేపిస్తోందని తెలిపారు. ఈ అలసత్వాన్నివీడి తక్షణమే హామీల అమలుపై అధికారులతో కసరత్తు మొదలెట్టి, వాగ్గానాల అమలును వెంటనే ప్రారంభించాలని, లేదంటే ఏ యే హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# కువైట్‌లో ఘోర ప్రమాదం35 మంది మృతి

**న్యూ డిల్లీ :** కువైట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దక్షిణ మంగాఫ్ జిల్లాలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో దాదాపు 35 మంది మృతి చెందినట్లు ప్రభుత్వ ఆధ్వర్యంలోని కువైట్ న్యూస్ ఏజెన్సీ (కునా) వెల్లడించింది. బుధవారం తెల్లవారుజామున కార్మికులు నివాసం ఉంటున్న భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున వ్యాపించాయి. భవనంలో మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది లోపల చిక్కుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు కేరళీయులు మరణించినట్లు నివేదికలు వెల్లడించాయి."దట్టమైన పొగతో ఊపిరాడక చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 40మందికి పైగా స్పృహ తప్పి పడిపోయారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అందుపు చేశారు. భవనంలో చిక్కుకున్న వారిని రక్షించి బయటకు తీసుకొచ్చారు. తీవ్రంగా గాయపడినవారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు" అని సీనియర్ పోలీసు కమాండర్ తెలిపారు.అగ్నిప్రమాదం కారణంగా 43 మంది ఆసుపత్రి పాలయ్యారని, వారిలో నలుగురు మరణించారని కువైట్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పోలీసులు చెప్పిన 35 మరణాలకు అదనంగా నలుగురి మరణాలు ఉన్నాయా? అనేది స్పష్టంగా తెలియలేదు. మంటలను అదుపు చేశామని, ప్రమాదానికి గల కారణాలను



పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు.

# ఆయనలా నేను దైవాంశ సంభూతుడిని కాను

వెల్లడించారు. చాలా రోజులుగా తానూ ఈ సందిగ్ధంలో ఉన్నానని చెప్పారు రాహుల్ గాంధీ. రాజ్యాంగం అనుమతినిస్తే రెండు చోట్లా ఎంపీగా ఉండాలని ఆశపడుతున్నట్టు అంతకు ముందు అన్నారు. కేరళలోని మలప్పురంలో జరిగిన సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోని బడా ఎయిర్‌పోర్ట్‌లన్నింటినీ అదానీకి అప్పగించాలని బహుశా దేవుడే మోదీని ఆదేశించి ఉంటాడని సెటైర్లు వేశారు. కానీ తనకు ఈ సదుపాయం లేదని వెల్లడించారు. పేద ప్రజలే తనకు దైవంతో సమానమని స్పష్టం చేశారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను బయాలజికల్‌గా పుట్టిన వాడిని కాదని, ఆ దేవుడే ఇలా పంపాడని అన్నారు. ఈ వ్యాఖ్యలపై చాలా మంది విమర్శలు చేశారు. సెటైర్లు వేశారు. ఇదే వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తూ రాహుల్ ఈ కామెంట్స్ చేశారు. 400 లక్ష్యం నీరు గారిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ ఇకపై తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని, ప్రజలు ఓట్ల రూపంలో ఆ సంకేతం ఇచ్చారని తేల్చి చెప్పారు.

# ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణం

స్పష్టంగా కనిపించాయి. ప్రమాణం చేసిన తర్వాత నేరుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వచ్చారు. అక్కడ ఆయన చంద్రబాబు అభినందిస్తూ పూలబొకేను అందించారు. అనంతరం చంద్రబాబు ఆయన్ని కౌగిలించుకొని ఎమోషన్ అయ్యారు. అక్కడి నుంచి నేరుగా వీఐపీ గ్యాలరీ వైపుగా వెళ్లి అక్కడ కూర్చొని ఉన్న అమిత్‌షా, వెంకయ్య, జేపీ నడ్డా, ఇతర ప్రముఖులకు అభివాదం చేశారు. చంద్రబాబు తర్వాత జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణం చేశారు. అనంతరం ప్రధాని మోదీ, చంద్రబాబుల దగ్గరకు వెళ్లి ఆశీస్సులు పొందిన ఆయన.. వేదికపై ఉన్న తన అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి కాళ్లు మొక్కి ఆశీర్వాదం పొందారు. పవన్ ప్రమాణం చేస్తుండగా ఆయన సతీమణి అన్నా లెజినోవా సంతోషంగా ఫోన్లో వీడియో తీస్తూ కనిపించారు. పవన్ కళ్యాణ్ తర్వాత నారా లోకేశ్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ సమయంలో వేదిక కింద ముందు వరుసలో లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ పక్క పక్కనే కూర్చొని మాట్లాడుకుంటూ కనిపించారు. ఎంతో కాలంగా పరిచయం ఉన్న వీరిద్దరూ ఇలా మాట్లాడుకుంటూ కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. మంత్రిగా ప్రమాణం చేసిన అనంతరం తన తండ్రి చంద్రబాబు నాయుడి కాళ్లు మొక్కిన లోకేశ్ అనంతరం ప్రధాని మోదీకి కూడా పాదాభివందనం చేయబోయారు. కానీ ఆయన వారించారు. అనంతరం లోకేశ్ అమిత్ షా కాళ్లు మొక్కబోగా ఆయన సైతం వారించారు.చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్ది సమయం ముందు ఆయన సతీమణి నారా భువనేశ్వరి వేదికపైకి వచ్చారు. ఇది గమనించిన ఆమె సోదరుడు నందమూరి బాలకృష్ణ.. భువనేశ్వరి దగ్గరకు వచ్చి ఆమ నుదుటిపై ప్రేమగా ముద్దుపెట్టి వెళ్లారు. అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ఈ దృశ్యం అద్దం పట్టింది. చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రుల ప్రమాణస్వీకారం పూర్తయ్యేంత వరకు ప్రధాని మోదీ వేదికపైనే ఉన్నారు. అంతే కాదు మంత్రుల ప్రమాణం ముగిసిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి, నూతన మంత్రి పవన్ కళ్యాణ్‌లతో కలిసి ప్రధాని మోదీ అభివాదం చేశారు. మోదీకి ఓవైపు చిరు, మరోవైపు పవన్ ఉండగా ముగ్గురూ కలిసి చేతులు పైకెత్తి అభివాదం చేశారు. అనంతరం సోదరులిద్దరితో ప్రధాని ఏదో విషయం ముచ్చటించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార వేడుకలో ఇది హైలెట్‌గా నిలిచింది. మొత్తానికి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార మహోత్సవ వేడుక టీడీపీ, జనసేన శ్రేణుల్లో జోష్ నింపింది. నారా, మెగా కుటుంబాలు కలిసిపోయిన తీరు అందర్నీ ఆకట్టుకుంది.

# ధరణి సమస్యలకు పరిష్కారం

కల్పించారు. పట్టాదారు పాసుపుస్తకం లేకుండా నాలా కన్వర్షన్, ఎన్నారైలకు సంబంధించిన భూసమస్యలతోపాటు కోర్టు కేసుల పరిష్కారం, ప్రస్తుతం సేకరించిన భూముల్లో సమస్యలు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు తదితరాలను పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు అప్పగించారు.పట్టా, అసైన్డ్ భూముల విరాసత్(పౌతీ), ఖాతా మెర్జింగ్, జీపీఏ, స్పెషల్ ల్యాండ్ మ్యాటర్స్, వంటి బాధ్యతలను ఎమ్మార్వోలకు అప్పగిస్తూ లాగిన్ సౌకర్యం కల్పించారు. పెండింగ్ అప్లికేషన్లపై రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసేందుకు ప్రభుత్వం కలెక్టరేట్లతోపాటు ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో డ్యాష్‌బోర్డులను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. ఈ బోర్డుల్లో ఏరకమైన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలు వెల్లడించనున్నారు. ఆన్‌లైన్‌లో వచ్చిన ధరణి అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కమ్ బ్యాక్ కోసం పాత ఫార్ములా

ఊహించలేకపోయామని తనను కలిసిన నేతల వద్ద జగన్ అభిప్రాయపడినట్లు తెలిసింది.ఇదే సమయంలో ఓటమితో కుంగిపోయిన వైసీపీ శ్రేణులను ఉత్తేజపరచడానికి, వారిలో ఉత్సాహం నింపడానికి వైఎస్ జగన్ మరో ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా పలుచోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. వైసీపీ, టీడీపీ శ్రేణులు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇక కౌంటింగ్‌లో టీడీపీ కూటమి విజయం సాధించిన తర్వాత పలుచోట్ల వైసీపీ శ్రేణుల మీద, కార్యకర్తలపైనా దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో వైసీపీ శ్రేణులకు అండగా నిలబడాలని జగన్ నిర్ణయించుకున్నారు. మంగళవారం పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలోనూ జగన్ ఇదే విషయాన్ని చెప్పినట్లు సమాచారం. టీడీపీ దాడిని కలిసి కట్టుగా ఎదుర్కోవాలని నేతలకు సూచించినట్లు తెలిసింది. అలాగే మీరంతా జట్టుగా నిలబడి, కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారు జగన్. నష్టపోయిన కార్యకర్తలను తాను పరామర్శిస్తానని.. వారిలో భరోసా కల్పిస్తానని జగన్ చెప్పినట్లు సమాచారం. దీంతో వైసీపీ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు, వైసీపీ శ్రేణులలో ఉత్తేజం తెచ్చేందుకు వైఎస్ జగన్ మరోసారి యాత్ర చేస్తారని ప్రచారం నడుస్తోంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేస్తూ విమాన ప్రమాదంలో కన్నుమూశారు. 2009లో వైఎస్ఆర్ మరణించిన తర్వాత కాంగ్రెస్ అధిష్టానంతో విభేదించి మరీ వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర నిర్వహించారు. వైఎస్ఆర్ మరణవార్త విని తనువు చాలించిన కార్యకర్తలను, అభిమానులను పరామర్శించేందుకు అప్పట్లో ఓదార్పు యాత్ర చేశారు. ఇప్పుడు కూడా అదే రీతిలో టీడీపీ శ్రేణుల దాడిలో నష్టపోయిన కార్యకర్తలు, అభిమానులను పరామర్శించేందుకు వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర చేస్తారని ప్రచారం నడుస్తోంది.

# ఆర్టీసీ బస్సెక్కిన డిప్యూటీ సీఎం

మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు అని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణ దోహదపడుతున్నది భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాల ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోనే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామని అన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నది అన్నారు.

కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతుందని.. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? అనుకునేవారని అన్నారు. ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు. ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది మేం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు. ఇది బీఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేకపోవడంతో కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం

ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. ప్రమాణం పూర్తయ్యాక వేదికపై ఉన్న చంద్రబాబు, మోదీ ల వద్దకు వెళ్లిన పవన్ కళ్యాణ్ వారితో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా పవన్ ను చంద్రబాబు అభినందించారు. అప్పె వేదికపై ఉన్న గవర్నర్, ఇతర ప్రముఖులకు పవన్ కళ్యాణ్ నమస్కరించారు. సోదరుడు చిరంజీవికి పాదాభివందనం చేసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

# మోష్ పబ్ కేసులో ఎనిమిది మంది అరెస్ట్

అమ్మాయిలతో కొత్త తరహా మోసానికి పాల్పడుతున్నారు. వీటి బారిన పడి కొంత మంది భారీగా డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కస్టమర్లను మోసం చేస్తున్న పబ్ లపై పోలీసులు దృష్టి సారించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన మోష్ పబ్ కేసును వారు సీరియస్ గా తీసుకున్నారు. ఢిల్లీ నుంచి అమ్మాయిలను తీసుకుని వచ్చి టిండర్, ఇతర డేటింగ్ యాప్ లతో వ్యాపారులకు, విద్యార్థులకు వలపు వల వేస్తూ తప్పించుకు తిరుగుతున్న పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. డబ్బున్న వాళ్లను పబ్‌కి వచ్చేలా చేసి ఖరీదైన మందు తాపించి లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా అక్రమ దందా

రాజధానిలో ఈ అక్రమ దందా గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతుంది. ఇటీవల ఓ వ్యక్తి టిండర్ యాప్ లో రితిక అనే మహిళను డేటింగ్ యాప్‌లో కలిసి మోసపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో హైదరాబాద్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మోష్ పబ్ ప్రతినిధులతో పాటు మరో ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు.

## అసలేమైందంటే

హైదరాబాద్ లోని మోష్ పబ్ నిర్వాహకులు అందమైన అమ్మాయిలను ఎరగా వేసి యువకులను ట్రాప్ చేస్తున్నారు. అనంతరం వారిని పబ్ లోకి తీసుకొచ్చి కొద్ది మొత్తం డ్రింక్‌కే వేల రూపాయల బిల్లు వేసి దోచుకుంటున్నారు. తీరా విషయం తెలిసే సరికి అమ్మాయిలు కనిపించకుండా పోతున్నారు. ఈ అంశంపై ఫిర్యాదులు రావడంతో మాదాపూర్ డీసీపీ వినీత్ విచారణ జరిపి గ్యాంగ్‌ను పట్టుకున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆరుగురు వ్యక్తుల ముఠా గ్రూపుగా ఏర్పడి ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారని గుర్తించారు.

## బిల్ చూసి కంగుతిన్న వ్యాపారవేత్త

ఇటీవల వ్యాపారవేత్తకు టిండర్ యాప్‌లో రితిక అనే అమ్మాయి పరిచయం అయింది. తర్వాత రోజు కలుద్దామని హై టెక్ సిటీ మెట్రో స్టేషన్ వద్దకి రావాలని చెప్పింది. దీంతో అతడు రితిక పిలిచిన చోటుకు వెళ్లాడు. ఇద్దరు మెట్రో స్టేషన్ వద్ద కలుసుకున్నారు. కాసేపు అతడితో మాటలు కలిపిన రితిక స్టేషన్ పక్కనే ఉన్న మోష్ క్లబ్ కి వెళ్దామని కోరింది. ఆమె ప్లాన్ పసిగట్టలేకపోయిన వ్యాపారవేత్త తనతో కలిసి వెళ్లాడు. పబ్ లోకి వెళ్లి తన తియ్యని మాటలతో అతడిని డ్యాన్స్ లో దింపింది. ఆ తరువాత గంట లోపల ఖరీదైన మద్యం ఆర్డర్ చేసి రితిక తాగింది. తర్వాత వెంటనే అక్కడి నుంచి జారుకుంది. రితిక ఎంతకు కనిపించకుండా పోవడంతో కంగుతిన్నాడు. ఆమెను వెతుకుతున్న క్రమంలో వ్యాపారవేత్త దగ్గరకు సర్వర్ వచ్చి రూ. 40505 బిల్ ను చేతిలో పెట్టాడు. ఆ బిల్లును చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఇంత బిల్లు నేను కట్టలేనని వాదించినా తనను బెదిరించి వ్యాపారవేత్తతో డబ్బులు కట్టించుకుని పబ్ యాజమాన్యం బయటకు పంపించారు. అలా బయటకు వచ్చి అనుమానంతో పబ్ గూగుల్ రివ్యూస్ చూడగా మోసం బట్టబయలైంది. పబ్ వాళ్లే అమ్మాయిలతో కలిసి ఇలాంటి మోసం చేస్తున్నారని గుర్తించారు. తనకు జరిగిన మోసం గురించి సోషల్ మీడియాలో ఆధారాలతో సహా బయటపెట్టాడు. ఈ విధంగా ఆ పబ్ చేస్తున్న మోసం బయటకు వచ్చింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ తిరస్కరణ

నమోదు చేశారు. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావులను అరెస్ట్ చేశారు. కేసులో ప్రధానంగా ఆరుగురిని నిందితులుగా చేర్చారు.

## బెయిల్ తిరస్కరణ

ఈ కేసులో నిందితులకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అడిషినల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లపై నేడు కోర్టు విచారించింది. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. రాజకీయ దురుద్దేశంతోనే తమను అరెస్టు చేశారని, కేసులో సాక్ష్యాలను కోర్టుకు సమర్పించలేదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసినందున ఇంకా విచారించాల్సి ఉందని నిందితులకు బెయిల్ మంజూరు చేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్లపై మంగళవారమే వాదనలు పూర్తయ్యాయి. ఈ పిటిషన్లను కొట్టివేస్తూ న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

## రెడ్ కార్నర్ నోటీసులు

ఇది ఇలా ఉంటే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు, ఓ తెలుగు న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్ కుమార్ రావుకు పోలీసులు రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఇటు శ్రవణ్ కుమార్ లండన్ లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరూ ముందస్తు ప్లాన్ తోనే విదేశాలకు వెళ్లినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వీరిని ఎలాగైనా అరెస్ట్ చేసేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మొదట లుక్ ఔట్ నోటీసులతో పాటు బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేశారు. తాజాగా ఇప్పుడు ఇద్దరికీ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు జారీ కావడంతో విదేశీ దర్యాప్తు సంస్థల సహకారంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును అరెస్ట్ చేసి స్వదేశానికి రప్పించే అవకాశం ఉంటుంది.

## ఇష్యూ సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్

గత ప్రభుత్వ హయాంలో పలువురు ప్రతిపక్ష నేతలు, సినీ నటులు, రియల్టర్లు, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయినట్లు వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ కేసుపై ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోలీసులతో సమీక్ష నిర్వహించారు.

# పీసీసీ రేసులో 'ఆ నలుగురు'

సీఎం రేవంత్ సైతం ఇందుకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో బీసీ సామాజికవర్గానికి చెందిన కీలక నేతల వివరాలను ఢిల్లీకి పంపించాలని టీపీసీసీకి హైకమాండ్ ఆదేశించినట్లు తెలిసింది. పీసీసీ చీఫ్‌తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాలు కూడా ఒకేసారి జరుగుతాయని గాంధీభవన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అయితే పీసీసీ చీఫ్ రేసులో బీసీ సామాజిక వర్గానికి చెందిన నలుగురు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ, ఎంపీ సురేష్ షెట్కర్ పదవి కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం. వీరిలో నుంచి ఒకరిని పీసీసీ అధ్యక్షుడిగా ఏఐసీసీ ప్రకటించే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన జగ్గారెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ తనకే ఇవ్వాలని జగ్గారెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి కూడా పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కూడా పీసీసీ కోసం ట్రై చేస్తున్నారు. సీనియర్ల మధ్య సమన్వయం, పార్టీ కార్యక్రమాలు సక్సెస్ చేయడం, అగ్రనేతల పర్యటనలు సజావుగా జరిగేలా నిర్వహించడం వంటి వాటిలో క్రియాశీలకంగా ఉండే నేతకు ఆ పదవి కట్టబెట్టాలని హైకమాండ్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎవర్ని పీసీసీగా నియమిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# 100 డేస్ ప్లాన్‌లో మోడీ

**న్యూఢిల్లీ :** బీజేపీ అధినేత నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల ప్రచారానికి ముందు, నరేంద్ర మోడీ మోడీ 3.0 ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఆయన కొన్ని చోట్ల ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ మంత్రివర్గం ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తోంది. అయితే ఈ వంద రోజుల్లో పెద్ద నిర్ణయం తీసుకోనున్నారు.మోదీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల ఉపసంహరణ ఇంకా ముందుకు సాగలేదు. ఇప్పటి వరకు ప్రభుత్వం పెద్దగా సాధించలేదు. అయితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం మొదటి 100 రోజుల్లో తన ఎజెండా కింద కొన్ని పెద్ద అడుగులు వేయబోతోంది. ఈ 100 రోజుల్లో ఏం జరుగుతుందనే ఊహాగానాలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. సీనియర్ వర్గాల నుండి వచ్చిన నివేదికల ప్రకారం, ప్రభుత్వం ఎఆఃఎ బ్యాంక్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ాఅఎ)లో తన వాటాను తగ్గించుకుంటుంది.ప్రభుత్వం మొదటి 100 రోజుల్లో పెట్టుబడుల ఉపసంహరణపై దృష్టి సారిస్తుంది. ప్రధానంగా ప్రభుత్వ జాబితాలో ఐడీబీఐ బ్యాంక్, షిప్పింగ్ కార్పొరేషన్ ఉన్నాయి. గతేడాది ఎన్నికల సంవత్సరం. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టింది. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ప్రభుత్వానికి 63.75 శాతం వాటా ఉంది. అలాగే, ఐడీబీఐ బ్యాంక్ డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ చాలా కాలంగా నిలిచిపోయింది. ఈ బ్యాంకులో ప్రభుత్వానికి 49.29 శాతం వాటా, ఎల్‌ఐసికి 45.48 శాతం వాటా ఉంది. ఐడీబీఐ బ్యాంక్‌లో తన మొత్తం వాటాను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఔఓఆఅ స్టీల్ లిమిటెడ్, ఃఇఓఒ, ఊఒఒ లైఫ్‌కేర్ కూడా ప్రభుత్వ జాబితాలోని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్. అంతకుముందు 2022లో ప్రభుత్వం ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఔఐఔఒ)లో తన వాటాను విక్రయించింది. స్టాక్ మార్కెట్‌లో షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మంచి పనితీరును కనబరుస్తోంది. గత నెలలో షేరు ధర 19 శాతం, ఏడాదిలో 134 శాతం పెరిగింది.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఈటల

టీడీపీ చీఫ్ చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఆయనకు అమరావతిలో టీడీపీ, బీజేపీ నేతలు ఘనస్వాగతం పలికారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి,రజనీకాంత్, నారా రోహిత్, శివాజీ, నందమూరి సుహాసినితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అక్కడికి చేరుకున్నారు.

# మంథని ఏంపివో ఆరిఫ్‌పై వేటు

**– విచారణలో వెలుగుచూసిన వేధింపులు, ఆర్థిక నేరాలు**



**పెద్దపల్లి :** మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ మండల పంచాయతి అధికారి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేనుపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం వేటు వేశారు. ఆరిఫ్ ను విధుల నుండి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ ఎంప్లాయిమెంట్ హైదరాబాదు కార్యాలయానికి సరెండర్ చేశారు. ఏడాదికాలంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, క్రిందిస్థాయి ఉద్యోగులను ఎంపివో వేధిస్తున్నాడని ఆరోపిస్తూ ఉద్యోగులు ఇటీవల జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన చేపట్టి కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ విచారణ అధికారిగా జడ్పీ సీఈవోను నియమించి నివేధిక సమర్పించవలసినది ఆదేశించారు. జడ్పి సీఈఓ విచారణలో ఆరిఫ్ పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలింది. మహిళా పంచాయతి కార్యదర్శుల పట్ల అనుచితంగా వ్యవహరించడం, వేధించడం, అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడటం, విధులు సక్రమంగా నిర్వర్తించకపోవడం, ఆర్థిక దోపిడికి సహకరించాలంటు ఉద్యోగులను భయాందోళనల్కు గురిచేయడం, ఉద్యోగులను వ్యక్తిగత డ్రైవర్లుగా వాడుకోవడం, ఉద్యోగుల కుటుంబ సభ్యులను అవమానిచడం వంటి అనేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడ్డట్టు విచారణలో తేలడంతో ఏంపివో విధులకు ఆరిఫ్ పనికిరాడంటూ నివేధికలు కలెక్టరుకు సమర్పించారు. ఆరిఫ్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టరు అతడిని విధుల నుండి తప్పించారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**– నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం':**

**– జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సిఐ మోహన్**



భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామం లో ఈరోజు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ సీఐ మోహన్, భీమారం ఎస్ఐ రాములు, ఎక్సైజ్ అధికారులు మరియు 60 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది. 17 లీటర్ల గుడుంబా స్వాధీనం, గుడుంబా తయారు కి సిద్ధంగా ఉన్న 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏసీపీ,సీఐ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, జైపూర్ ఎస్సై నాగరాజు, సిబ్బంది యాఎ శకుంతల, సంపూర్ణ, మాచర్ల, ముత్తయ్య, మహేష్ బాబు, సంతోష్ ఎక్సైజ్ సిఐ, ఎస్సై లు పాల్గొన్నారు.

# పక్కపక్కనే కూర్చున్నహరీష్ రావు, రఘునందన్ రావు

**సిద్దిపేట** సిద్దిపేటలో ఆసక్తికర సన్నివేశం కనపడింది. ఒకే కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత ఇద్దరు నేతలు ఎదురుపడ్డారు. ఎంపీగా గెలిచినందుకు రఘునందన్ రావుకి హరీష్ రావు కంగ్రాట్స్ చెప్పారు. ఇద్దరూ శివపార్వతుల కల్యాణంలో క్కపక్కనే కూర్చున్నారు.

# వెల్లివిరిసిన ఆత్మీయ అనుబంధాలు

**విజయవాడ :** చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసే వేదికపై ఆత్మీయ అనుభందాలు వెల్లివిరిశాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఒక అరుదైన ఘటన చోటు చేసుకుంది. వేదికపై కూర్చున్న నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని అప్యాయంగా పలకరించారు తమ్ముడు నందమూరి బాలకృష్ణ. అందరూ చూస్తుండగా చెల్లిని పలకరిస్తూ తలపై నిమురుతూ ఆల్ ది బెస్ట్ చెప్పారు బాలయ్య. దీనికి ప్రతీకగా భువనేశ్వరి కూడా నవ్వుతూ పలకరించారు. దీంతో ఇరువురి మధ్య ఆత్మీయత వెల్లివిరిసింది. అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని బాలయ్య అంతాతానై, అన్నీ తానై నడిపించినట్లు కనిపిస్తుంది. ముందుగా చిరంజీవిని కూడా సాదరస్వాగతం పలుకుతూ ఆలింగనం చేస్తూ వేదికపైకి ఆహ్వానించారు.ఈ క్రమంలోనే ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలు వేదికపైకి హాజరయ్యారు. వారిని గ్రాండ్ వెల్కం లభించింది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణస్వీకారం చేశారు చంద్రబాబు. ఇలా ఆప్యాయత, ఆనురాగాలు, ఆనందాల మధ్య చంద్రబాబు ప్రమాణస్వీకారపర్వం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు వేల సంఖ్యలో తరలి వచ్చారు. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రముఖ నాయకులు, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వేదిక మొత్తం ఒక్కసారిగా ఆనందోత్సాహాలు, అభిమానుల కేరింతలమధ్య సంబరంగా సాగింది. అటు నారా, ఇటు నందమూరి ఇంట్లనే కాకుండా ఆంధ్రరాష్ట్ర మంతా ఒక పండుగ వాతావరణం నెలకొంది.

# స్పెషల్ అట్రాక్షన్‌గా చిరు

**విజయవాడ :** చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు మెగాస్టార్ చిరంజీవి. స్టేజీ పై ఒక వైపు నుంచి మరో వైపున ఉన్న చిరంజీవి దగ్గరకు వచ్చారు ప్రధాని మోదీ. ఒక చేతితో పవన్ చేయి, మరో చేతితో చిరంజీవి చేయి పట్టుకొని అక్కడి వారికి అభివాదం చేశారు ప్రధాని. ఈ సందర్భంగా మెగా బదర్స్‌లో మెగా ఆనందం కనిపించింది. ఆ సన్నివేశంతో ఇద్దరూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. దీంతో సభకు హాజరైన వారంతా చప్పట్లతో అభినందించారు.



## మళయాలంలోనూ
# అడుగు పెడుతున్న సమంత

సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ కోట్లాదిమంది ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో ఇంప్రెస్ చేసే సమంత ఇప్పటివరకు మాలీవుడ్‌లో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇప్పుడిక మలయాళ చిత్రపరిశ్రమలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి సినిమాతో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం హోం బ్యానర్ మమ్ముట్టి కంపెనీ తెరకెక్కించనుంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా నటించనున్న చిత్రంతో సామ్ మాలీవుడ్ డెబ్యూ ఫైనల్ అయినట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సామ్, మమ్ముట్టి ఇప్పటికే ఎఅఒ ఈతినిఞనీసూ యాడ్‌లో కనిపించారని తెలిసిందే. గతేడాది గుణశేఖర్ దర్శకత్వంలో నటించిన ఫీ మేల్ ఓరియెంటెడ్ మూవీ శాకుంతలం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. ఇక శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఖుషి మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది సమంత.

# కల్కి కల నెరవేరడానికి చాలా సమయమే పట్టింది

## ట్రైలర్‌కు ఆదరణతో డైరెక్టర్ అశ్విన్ ఆనందం

కల నెరవేరడానికి చాలా సమయం పట్టిందన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్ .ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ విశేషమైన ప్రేక్షకాదరణ దక్కించుకొని లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై దర్శకుడు మాట్లాడుతూ.. ఎమోషనల్‌గా ఉందన్నారు. 'ఈ ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా నా మనసు భావోద్వేగానికి గురవుతుంది. పురాణాలు, సైన్స్ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. ఈ రెండింటిని కలిపి సినిమా తీయాలని ఎన్నో ఏళ్ల క్రితం అనుకున్నాను. మా ఆర్టిస్టులందరి సాయంతో మైథాలజీకి సైన్స్‌ను జోడించి 'కల్కి 2898 ఏడీ' తెరకెక్కించాను. టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైంది. నా కలని సాకారం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. చిత్రబృందమంతా ఎంతో కష్టపడి పని చేసింది. తెలుగు ప్రేక్షకులతో పాటు. దేశంలోని వారంతా దీన్ని చూసి గర్వపడతారు' అని నాగ్ అశ్విన్ తెలిపారు. తాజాగా విడుదలైన 'కల్కి' ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. హిందీ భాషలో 24 గంటల్లోనే 14 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. త్వరలోనే ట్రైలర్2ను విడుదల చేయనున్నారని జోరుగా ప్రచారమవుతోంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో రెండు ట్రైలర్లు కట్ చేశారని.. త్వరలోనే రెండో దాన్ని రిలీజ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే మరో వారంలో ఫస్ట్ సింగిల్ కూడా రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## అహనా పెళ్లంట...
# పిసినారి లక్ష్మీపతి

## రావుగోపాలరావును కాదని కోటకు ఛాన్స్



పాత్ర ఏదైనా అందులో ఇమిడిపోగల అతికొద్ది మంది నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా, హాస్యనటుడిగా ఆయన విభిన్న పాత్రలు పోషించారు. ఆయన నటించిన సినిమాల్లోని కొన్ని పాత్రలను చూస్తే, కోట శ్రీనివాసరావు తప్ప మరొకరు ఆ పాత్రలను చేయలేరేమో అనిపిస్తుంది. అలాంటి వాటిల్లో 'అహ నా పెళ్ళంట'లోని పిసినారి లక్ష్మీపతి పాత్ర ఒకటి. జంధ్యాల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పిసినారి పాత్రలో కోట శ్రీనివాసరావు అద్భుతంగా నటించారు. ఇక అరగుండు పాత్ర బ్రహ్మానందంతో కలిసి కోట పండించిన కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. తొలుత లక్ష్మీపతి పాత్ర కోసం రావుగోపాలరావును అనుకున్నారట.జంధ్యాల.. కోట శ్రీనివాసరావుతో ఆ పాత్రను చేయించాలని అనుకున్నారు. నిర్మాత డి.రామానాయుడు తొలుత అందుకు ఒప్పుకోలేదు. కానీ, పట్టుబట్టి ఒప్పించారు.'ఒకరోజు నేను చెన్నై వెళ్లడానికి ఎయిర్‌పోర్ట్‌కు వచ్చా. అయితే అంతకుముందే రామానాయుడుగారు అక్కడి వచ్చి కూర్చున్నారు. అప్పట్లో నాలాంటి నటుడు ఆయనకు ఎదురుగా కూర్చొని మాట్లాడటం చాలా గొప్ప విషయం. నేను వెళితే.. 'ఇక్కడకు రావయ్యా! నీతో ఒక విషయం చెప్పాలి' అన్నారు. ఏంటి సర్ అని అడిగా, 'జంధ్యాలతో ఒక సినిమా ప్లాన్ చేశాను. ఇవాళే ఫైనలైజ్ అయింది. ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ ఉంది. అది పండితే సినిమా చాలా బాగా ఆడుతుంది. లేకపోతే యావరేజ్‌గా ఆడుతుంది. ఆ పాత్ర గురించి నాకూ జంధ్యాలకు 20రోజులుగా చర్చ జరుగుతోంది. నేను రావుగోపాలరావుతో వేయిద్దా మనుకున్నా.

కానీ, కోట శ్రీనివాసరావుతోనే ఆ పాత్ర వేయిస్తానని జంధ్యాల పట్టుబట్టారు. నేను సరే అన్నా. 20రోజుల పాటు నీ డేట్స్ కావాలి' అని అడిగారు. తప్పకుండా సర్ అన్నా. ఆ తర్వాత ఈ సినిమా విడుదలై ఘన విజయం సాధించింది. నా పాత్రకు మంచి పేరు వచ్చిందని ఆనాటి విశేషాలను కోట శ్రీనివాసరావు పంచుకున్నారు.

## సన్నాఫ్ సునామి
# ప్రారంభం

దిలీప్ కుమార్ రాథోడ్, అరవిందా అగర్వాల్, షణ్ను హీరోహీరోయిన్లుగా చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'సన్నాఫ్ సునామి' చిత్రం తాజాగా హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'శత్రువుల గుండెల్లో దడ' అనేది ఈ చిత్రానికి ట్యాగ్ లైన్. ఈ సినిమాతో పాటు 'బాలతేజం' అనే సినిమా కూడా ప్రారంభమవడం విశేషం. ఈ రెండు చిత్రాలను కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. నటీనటులపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ క్లాప్ కొట్టారు. ఆసక్తికరమైన కథ, కథనాలతో తెలుగు తెరపైకి ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'సన్నాఫ్ సునామి' రాబోతుందని మేకర్స్ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. 'సన్నాఫ్ సునామి' నటీనటులు బాగా నటించే వారే. ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సినిమా యూనిట్‌కు మంచి పేరు వస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా దర్శక నిర్మాతలకు మా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ద్వారా పూర్తి సహకారం అందిస్తాము. సినిమా రిలీజ్‌కు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.

## 'బుజ్జి'ని డ్రైవ్ చేసిన ఆనంద్ మహీంద్రా..



ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో 'కల్కి 2898ఏడీ' ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఇది రూపొందుతోంది. సాంకేతికంగా ఉన్నత విలువలతో దర్శకుడు అద్భుతంగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. మేకర్స్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఒక వాహనాన్ని రూపొందించారు. దానికి 'బుజ్జి' అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఈ వాహనం సినిమా ప్రమోషన్లలో సందడి చేస్తోంది. తాజాగా ప్రముఖ వ్యాపారవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా బుజ్జిని డ్రైవ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో గ్లింప్‌లను మేకర్స్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.కాగా, చెన్నైలోని మహీంద్రా రీసెర్చ్ వ్యాలీకి చెందిన తన బృందం భవిష్యత్ లో రోబో వాహనాన్ని రూపొందించాలనే లక్ష్యంతో చిత్ర యూనిట్‌కి ప్రత్యేకంగా ఒక వాహనాన్ని రూపొందించడంలో సహాయపడిందని ఆనంద్ మహీంద్రా వెల్లడించారు. ఇదిలాఉంటే.. నిన్న విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. ఈ నెల 27న 'కల్కి 2898ఏడీ' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## మోసగాళ్లకు మోసగాడు..
# వందసార్లు చూశా

## నటుడు మహేశ్ బాబు సరదా సంభాషణ






తేజ దర్శకత్వంలో నేను నటించిన 'నిజం' నాకెంతో నచ్చిన సినిమా. అలాంటి గొప్ప చిత్రాన్ని నాకు అందించినందుకు దర్శకుడు తేజకు థ్యాంక్స్ చెప్పాలి. 'నిజం' చేసినందుకు ఇప్పటికీ గర్వపడుతుంటాను' అని మహేష్ బాబు అన్నారు. సుధీర్‌బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక తెరకెక్కించిన చిత్రం 'హరోం హర' జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అడివి శేష్, విశ్వక్‌సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో మహేశ్ బాబుతో మాట్లాడిన ఫోన్ రికార్డును సుధీర్‌బాబు ప్లే చేశారు. అందులో సుధీర్ అడిగిన పలు ప్రశ్నలకు మహేశ్ సమాధానమిచ్చారు. నాన్న నటించిన 'మోసగాళ్లకు మోసగాడు'. ఆ సినిమాను వందసార్లు చూసుంటాను. నాకు చాలా ఇష్టమైన చిత్రం అది అని మహేశ్ బాబు అన్నారు. 'హరోంహర' ట్రైలర్‌లో నువ్వు చాలా కొత్తగా ఉన్నావ్. ఇలాంటి కథ ఇప్పటివరకు రాలేదనిపించింది అని మహేశ్ సరదాగా చెప్పుకొచ్చారు.ఇక సుదీర్‌బాబు మాట్లాడుతూ 'అడివి శేష్ నాకు స్ఫూర్తి. తన తలరాతను తానే రాసుకున్నాడు. సినిమా కథల విషయంలో చాలా మంది అభిప్రాయాలు తీసుకుని మార్పులు చేసుకుంటారు. ఈ రోజుల్లో ఒక హీరోకు మరో హీరో సపోర్ట్ చేసుకోవాలి. ఏ సినిమా ప్రీరిలీజ్ అయినా విశ్వక్‌సేన్ హాజరవుతారు. అది తనలో ఉన్న గొప్ప లక్షణం. 'హరోంహర'లో నేను సుబ్రహ్మణ్యం పాత్రలో కనిపిస్తాను. ఇది మంచి విజయం సాధిస్తుంది. దీని కోసం చాలా మంది కష్టపడ్డారు. ఇప్పటి వరకు తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి కథతో ఏ సినిమా రాలేదు. నన్ను ఇలాంటి పాత్రలో చూడాలని మా మావయ్య కృష్ణ గారు కోరుకున్నారు. ఆయన ఉంటే ఆనందించేవారు.

నిర్మాతలు ఎక్కడా రాజీ పడలేదు. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ సుబ్రహ్మణ్యంలా ఫీలవుతారు. ముఖ్యంగా హీరో మహేశ్ బాబుకు థ్యాంక్స్ చెప్పాలి. ట్రైలర్ చూశాక చాలా సపోర్ట్ చేశారు. ఆయనతో సినిమా తీయాలంటే రెండేళ్లు పడుతుంది. ఈ గ్యాప్‌లో నేను మీ ముందుకు వచ్చి అలరిస్తాను. ఆయన ఇచ్చినంత కిక్ ఇవ్వకపోవచ్చు గానీ.. కచ్చితంగా మీ అందరికీ వినోదాన్ని పంచుతాను' అని అన్నారు.

# ప్రైవేటు స్కూల్స్ ఫీజుల నియంత్రనపై చర్యలేవి.?

- ఇష్టారాజ్యంగా మారిన ప్రైవేట్ పాఠశాల యజమాన్యాల వైఖరి
- అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న స్కూల్ ఫీజులు
- ఉత్తర్వులకే పరిమితమైన నియంత్రణ కమిటీలు
- మధ్య తరగతి కుటుంబాలకు భారమవుతున్న పిల్లల చదువులు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తు పూర్తి స్థాయి సిబ్బందిని నియమించేది ఎప్పుడు.?
- ఉపాధ్యాయుల పనితీరుపై సమీక్షలు నిర్వహిస్తు పాఠశాల పనితీరు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోరా.?
- ప్రైవేట్ పాఠశాల పనితీరు, మౌళిక వసతుల కల్పన, సిబ్బంది అర్హతలపై నిరంతర పర్యవేక్షణ ఏది.?
- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆగడాలు-చోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్వార్ధ ప్రయోజనాలతో ఉచితాలను తెర పైకి తెచ్చి ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటున్న మన ప్రభుత్వాల తీరుతో విద్య పూర్తిగా వ్యాపారమయమై డబ్బున్న వారికే చదువు అనే పరిస్థితులు దాపురించాయి. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల తీరుతో మధ్య తరగతి కుటుంబాలకు విద్య అందని ద్రాక్షగా మారింది. అరకొర వసతులతో నెట్టుకొస్తున్న ప్రభుత్వ పాఠశాలలు సమస్య సుడిగుండంలో చిక్కుకుని దయనీయ స్థితికి దిగజారాయి. సిబ్బంది ఖాళీలు, ఆర్థిక సమస్యలు, ఇతర సమస్యలతో ప్రభుత్వ పాఠశాలల ఉనికికే ప్రమాధంగా మారింది. దీంతో జనాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల గడప త్రొక్కాల్సిన అనివార్య పరిస్థితులు దాపురించాయి.

ప్రధానంగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన మౌలిక వసతులలో విద్యా, వైద్యం ప్రధానమైనవి కాని మన ప్రభుత్వాల చలవ వల్ల ఇవి రెండు వ్యాపారమయమై దోచుకునోడికి దోచుకున్నంతగా అడ్డూ అదపు లేకుండా ఫీజులను పెంచుతు వేలకు వేలు వసూలు చేస్తు విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఈటెక్నో, కాన్సెప్ట్, టాలెంట్ వంటి పేర్లతో పాఠశాలలు నెలకొల్పి విద్యా వ్యాపారానికి తెర తీస్తున్నారు. ఫీజుల నియంత్రణపై కమిటీ వేసి చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ మాత్రం నిద్రమత్తులో తూలుతుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో సతమవుతున్న మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల ఫీజులు కట్టలేక అవస్థలు పడుతుంటే, ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం విద్యలో నాణ్యత పెంచలేక పోతున్నారు.

## ఇష్టారీతిగా ఫీజుల వసూలు

రాష్ట్రంలో విద్యను అంగడి సరుకుగా మార్చి ఒక్కో పాఠశాలలో ఒక్కో తరహా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఒకరు కాన్సెప్ట్, టాలెంట్, ఈటెక్నో అనే పేర్లతో, ఇంకొందరు ప్రత్యేక సదుపాయాలు, స్పెషల్ క్లాసులు, కంప్యూటర్ శిక్షణ అంటు వేలకు వేలు దండుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కేవలం నర్సరీ అడ్మిషన్ కోసం వేలల్లో డొనేషన్స్ తో పాటు వేలకు వేలు ఫీజుల రూపంలో దోచేస్తున్నారు. ఇక ఒకటవ తరగతి నుండి10వ తరగతి వరకు ఫీజులు చూస్తే దిమ్మ తిరిగి మూర్చ పోవాల్సిందే. అలాగే ఫీజులతో పాటు బస్సు చార్జీలు పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు, టై, బెల్ట్ల కోసమంటు అధనంగా డబ్బులు దోచేస్తున్నారు. అయితే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రతీ ఏడాది ఫీజులు పెంచడానికి తల్లిదండ్రుల ఆలోచనలే కారణమంటు విమర్శలు లేకపోలేదు. ప్రైవేటులో అయితే తమ పిల్లలు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందుతారనే భావనలో ఉండటంతో ఇష్టానుసారం ఫీజులు పెంచుతు పోతున్నారు. స్కూళ్లల్లో ఫీజుకు తగ్గ వసతులు ఉన్నాయా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా అనే విషయాలపై పిల్లల తల్లితండ్రులకు పట్టింపేలేదు

## ఫీజుల నియంత్రణ కమిటీలు ఎక్కడ

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం వేసిన కమిటీలు ఏమయ్యాయో, వాటి పనితీరు అంత చిక్కని ప్రశ్న. ఫీజుల నియంత్రణపై పటిష్టంగా చర్యలు తీసుకునేందుకు పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యంతో కలిపి కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాని ఇప్పటి వరకు ఇలాంటి కమిటీలు ఎక్కడ ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. వాస్తవానికి ఈ కమిటీలు సమావేశమై ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ మేరకు గతంలో ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేసినను అవి కేవలం పేపర్లకు మాత్రమే పరిమితమైన్నాయి. వాస్తవానికి విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల్లో 50 శాతం ఉపాధ్యాయుల వేతనాల కోసం ఖర్చు చేయాలి. ఇది కూడా ఎక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫీజుల కట్టడికి చర్యలు తీసుకోనిచో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఫీజుల భారం మరింత పెరిగే అవకాశం ఉంది.

## అర్హతలు లేని ఉపాధ్యాయులు

ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించు కుంటున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా అర్హత కలిగిన ఒకరిద్దరు ఉపాధ్యాయులతో పాటు ఓ కేరళ టీచర్‌ను నియమించుకొని వారిచే బోధన చేయిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు. అడ్మిషన్లు పూర్తయ్యాక పిల్లలకు చదువు ఎవరు బోధిస్తున్నారన్న విషయాన్ని తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఎస్సీ, బీఈడీ చేయడంతో పాటు డీఎస్సీలో ఎంపికైన వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమిస్తారు. ఈ విషయం తెలిసి కూడా సర్కార్ బదులకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. దీనిని అదునుగా చేసుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న బడిబాట వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరుపై సమీక్షలు నిర్వహిస్తు ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలని పలువురు జనాలు ప్రభుత్వాని కోరుచున్నారు.

# మోదీ, షాలకు సంకేతాలు పంపించిన జగన్.?

- బీజేపీకి మద్దతుపై వైసీపీ పరోక్ష సంకేతాలు



అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరికైనా మద్దతిస్తారని తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఏపీలో ఎన్నికల తర్వాత వైసీపీ క్యాడర్ పై దాడులు జరుగుతున్నాయని పోలీసులు పట్టించుకోవం లేదని చెప్పేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కీలక విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ లక్ష్యం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమేనని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ఏదైనా బిల్లు పాస్ అవడానికి వస్తే ఆ బిల్లు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే తాము మద్దతిస్తామన్నారు. ప్రత్యేకంగా తాము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వబోమని ఏ నిర్ణయం అయినా రాష్ట్ర ప్రయోజనాల మేరకే ఉంటుందన్నారు. విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు బీజేపీకి పరోక్ష మద్దతు ప్రకటిస్తున్నట్లుగా ఉన్నాయని జాతీయ రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి అవసరమైన దాని కన్నా ఇరవై మంది లోక్ సభ సభ్యులు ఎక్కువే ఉన్నప్పటికీ ముంద జాగ్రత్తగా మరింత మంది లోక్ సభ సభ్యుల మద్దతు కోసం ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో నలుగురు ఎంపీలు ఉన్న వైసీపీ బిల్లుల వారీగా మద్దతిస్తామని చెప్పడం తమ ఉద్దేశాన్ని బీజేపీ హైకమాండ్‌కు పంపడమేనని అంటున్నారు. లోక్‌సభలోనే కాకండా రాజ్యసభలో వైసీపీకి పదకొండు మంది సభ్యులు ఉన్నారు. ఎన్డీఏ కూటమికి రాజ్యసభలో మెజార్టీ లేదు. వైసీపీ సభ్యులపై ఆధారపడి బిల్లులు పాస్ చేసుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రెస్ మీట్‌లో విజయసాయిరెడ్డి పరోక్షంగా ఇదే మాట చెప్పారు. టీడీపీకి ఒక్క రాజ్యసభ సభ్యుడు కూడా లేరని పదహారు మంది లోక్ సభ సభ్యులున్నారని తమకు నలుగురు లోక్‌సభ ఎంపీలు, పదకొండు మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. తమ కంటే టీడీపీకి ఒకే ఎంపీ ఎక్కువగా ఉన్నారన్నారు. ఈ మాటల ద్వారా బీజేపీకి తమ ప్రాధాన్యాన్ని గుర్తు చేసే ప్రయత్నం చేశారన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఇండియా కూటమి వైపు వెళ్లే అవకాశం లేదు. తాము ఎన్డీఏకే మద్దతిస్తామని ఎన్నికలకు ముందు కూడా సంకేతాలు పంపారు. ఇప్పుడు ఘోర పరాజయం ఎదురైనా తాము బీజేపీకి అప్రకటిత మిత్రపక్షంగా ఉంటామన్న సంకేతాలను పంపుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో వివేకా హత్య కేసు విషయంలో జగన్ అక్రమాస్తుల విషయంలో తమకు అనుకూలంగా వ్యవస్థల్ని నెమ్మదిగా కదిలేలా చేశారన్న ఆరోపణలను టీడీపీ చేస్తూ వచ్చింది. ఇప్పుడు తమకు ఉన్న ఎంపీలతో అదే పని చేస్తోందని టీడీపీ నేతలు విమర్శించే అవకాశం ఉంది.

# ఆ భూమి ఎమ్మెల్యే మల్లారెడ్డిది కాదు

- సుచిత్ర సర్వేనంబర్ 82లో భూమిపై నివేదిక
- మేడ్చెల్ కోర్టుకు సమర్పించిన రెవెన్యూ అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. కానీ మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా అది తన భూమి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అభ్యంతరం తెలిపేసరికి తతంగం మొత్తం బయటకొచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ లోని సుచిత్ర ఏరియాలో రూ.వందల కోట్లు విలువ చేసే 2 .10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా, అది మొత్తం తనదేనంటూ మల్లారెడ్డి మే 18న అక్కడ హంగామా చేశారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, అనుచరులతో కలిసి వెళ్లి వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. అప్పటికే అక్కడ మరో వర్గం ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. . పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో వర్గానికి చెందినోళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. రంగంలోకి రెవెన్యూ శాఖ దిగి విచారణ చేపట్టింది. రెవెన్యూ శాఖ చేసిన దర్యాప్తులో 33 గుంటల భూమి తనదికాదని తేలింది. దీంతో ల్యాండ్ పై ఉన్న మరో వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిపై చర్య తీసకోవాలని కోరుతున్నారు.

# అన్ని ఐ(ల)య్యకే తెలుసు

- సర్కిల్‌లో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన క్షణాల్లో ప్రత్యక్షం
- ఫిర్యాదులు అందాయి అని బెదిరించి పనులు ఆపటం
- ఆపై బేరం కుదుర్చుకుని అక్రమార్కుల వద్ద లక్షల్లో వసూళ్లు
- స్థల విస్తీర్ణం బట్టి స్లాబ్ కు లక్ష నుంచి 2 లక్షల వరకు వసూలు
- పత్రికలో కథనాలు వచ్చిన చర్యలకు వెనుకాడుతున్న జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్



అయ్యప్ప సొసైటీలో ఓ బిల్డర్ వద్ద బేరసారాలు చేస్తున్న చైన్ మెన్ ఐలయ్య










వివరణ అడిగితే మొఖం చాటేస్తున్న ఏసిపి రాజ్ కుమార్

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి వెస్ట్ జోన్ జోనల్ పరిధి చందానగర్ సర్కిల్–21లో యదేచ్ఛగా అక్రమ భవన, నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఉన్నతాధికారుల ఉదాసీనతతో జీహెచ్ఎంసీ కింది స్థాయి అధికారులకు వరంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పుమంటున్నా.. పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్న అవేమి తమకు పట్టవన్నట్లుగా సైలెంట్‌గా తమ పనిని ఎంచక్క కాని చేస్తున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. డబ్బు మూటలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అడ్డుకునేవారు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. చాందానగర్ సర్కిల్ –21 లో టౌన్ ప్లానింగ్ ఏసిపి స్థాయి అధికారులు, కిందిస్థాయి సిబ్బందిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చైన్ మెన్ ఐలయ్య, అవుట్సోర్సింగ్ ఉద్యోగి శ్రీనివాస్ లను ప్రోత్సహిస్తూ, అక్రమార్కులతో అంటగాగుతున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపణలొస్తున్న అవేమీ తమకు పట్టవన్నట్లుగా లైట్ తీసుకుంటున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. కింది స్థాయి సిబ్బంది వారే టౌన్ ప్లానింగ్ బాసులుగా చక్రం తిప్పుతున్నారు. దీంతో అక్రమ సెల్లార్లు, అదనపు అంతస్తుల నిర్మాణాలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. హాఫీజ్ పేట్, మదాపూర్, చందానగర్ డివిజన్ లలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఆదిలోనే అరికట్టాల్సిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, అక్రమార్కులతో ములాఖాత్ అయ్యి అందిన కాడికి దోచుకుని దాచుకుంటున్నారు. వీరి ఆగడాలకు కట్టడి చేయాల్సిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం (ఎస్టీఎఫ్), న్యాక్ బృందాలు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెల్లార్లు, అదనపు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమార్కుల నుంచి రూ.లక్షల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ వెస్ట్ జోన్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. పర్మిషన్లు ఉన్నాయా..? లేదా..? అసలు అనుమతి కోసం టీఎస్ బి పాస్ లో అప్లై చేసుకున్నారా..? అనే ప్రశ్నలకే తావులేకుండా అక్రమ నిర్మాణదారులు యథేచ్ఛగా అంతస్థుల మీద అంతస్తులు కట్టేస్తున్నారు. అటువైపు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వెళ్లినా చూసీ చూడనట్టుగా వ్యవహరించడం, అక్రమార్కులకు వత్తాసు పలుకుతుండడంతో ఈ తరహా నిర్మాణాలకు జోరందుకున్నాయి. చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని పలు డివిజన్ లలో అనేక నిర్మాణాలు సాగుతున్నా.. అనుమతులు మాత్రం కొన్నింటికే ఉన్నాయని తెలుస్తోంది. అయినా జీహెచ్ఎంసీ అధికారులు వాటి విషయంలో నోటీసులతో సరిపెట్టి ఎలాంటి చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి పడుతుందని తెలిసినా ధనార్జనే ధ్యేయంగా స్వలాభం కోసం అక్రమార్కులతో కలిసి ఎవరి వాటాలు వారు పంచుకుంటున్నారని సర్కిల్ ప్రజలు మండిపడుతున్నారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డే లేదు.?

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, గురుకుల్ ట్రస్ట్ అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా లతో పాటు పలు కాలనీల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వివాదాస్పద భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుడని కోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి యదేచ్ఛగా భారీ భవన నిర్మాణాలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా 6 అంతస్తుల నుంచి 7 ఫ్లోర్ ల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. స్థలం తక్కువున్నా, ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండానే, సెల్లార్లు తవ్వేసి 6–7 అంతస్థుల మేడలు కట్టేస్తున్నారు. ఇంకొందరు అయితే 60 నుంచి 200 గజాల లోపు స్థలాల్లోనే 5 అంతస్తులు కట్టేస్తున్నారు. వీటివల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బందులతో పాటు పలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిబంధనలు, కోర్టు ఆదేశాలు భేఖాతర్..

ప్రధానంగా గోకుల్ ప్లాట్స్, గురుకుల్ ట్రస్ట్ అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా లాంటి వివాదాస్పద భూముల్లో కోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి యదేచ్ఛగా భారీ భవన నిర్మాణాలు సాగిస్తున్నారు. ఇక్కడ అడ్డగోలుగా నిర్మాణాలు జరిగిపోతున్నాయి. కొందరు బిల్డర్లు, నిర్మాణదారులు ఏకంగా 6 –7అంతస్తులు కట్టేసి వాటపై మరో పెంట్ హౌస్ కట్టేసుకున్నారు. వీటిలో ఎక్కడా కనీస నిబంధనలు కూడా పాటించడం లేదు. అయినా ఈ విషయాలు అన్నీ తెలిసినా సంబంధిత అధికారులు మిన్నకుండిచోద్యంచూస్తున్నారన్నవిమర్శలు వినిపిస్తున్నాయి

## ఎమ్మెల్యే వారించినా మార్పు లేదు..

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై వరుస కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ వారిని ఆయన క్యాంప్ కార్యాలయంలో పిలిచి తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు. ఐన వారి ప్రవర్తనలో మార్పు లేదని తోటి సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నారు.

## వందల కోట్ల ఆదాయానికి గండి...

శేరిలింగంపల్లి జోనల్ వ్యాప్తంగా ఆయా సర్కిళ్లలో సాగుతున్న నిర్మాణాలతో జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం చేకూరాలి, కానీ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మాత్రం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతోంది. సంస్థ ఆదాయాని కి అధికారులే గండి కొడుతుంటే జీహెచ్ఎంసీ ఎప్పటికి కొలుకుంటుంది అన్నది శేష ప్రశ్న అనే చెప్పాలి. అనుమ తులు లేకుండా, అంతకు మించి సాగుతున్న నిర్మాణాలపై అధికారులుఇప్పటికైనాదృష్టిసాదిస్తారోలేదోవేచిచూడాలి మరి.!

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588